జులై- 2018

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాస పత్రిక

ప్రధాన సంపాదకులు :

**రెవ.డా॥ కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

**సామ్రాట్ కొడవటికంటి**

చందా వివరాలు :

సంవత్సర చందా రూ. 200/-

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-

చిరునామా :

ఎడిటర్, పరిశుద్ధత

పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లౌపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

ఫోన్: 08592-231281

సెల్ : 9704255416

బ్యాంక్ అకౌంట్ వివరాలు :

A/c Name: **K. Joseph**

A/c No.: **10957380353**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890

## విషయసూచిక

| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| తిమోతి | కొడవటికంటి | 03 |
| శాశ్వత రక్షణ | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 07 |
| వంశావళిలోని స్త్రీలు | శ్రీమతి రేచల్ జోసఫ్ | 09 |
| దేవుడు-సిరి | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 11 |
| సాక్ష్యము | సహో. జాని, ఖమ్మం | 12 |
| మదర్‌తెరీసా | బ్రదర్ కె. సామ్రాట్ | 16 |
| బైబిలు కథలు | మామయ్య కథలు<br>రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 18 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | 24 |

INDIA EVANGELISTIC & RELIEF FELLOWSHIP

EVANGELISM
- Church Planting
- Evangelistic Crusades
- Pastor's Seminars
- Youth Ministry
- T.V.Ministry
- Magazine Ministry
- Audio Ministry
- Jail & Prison Ministry
- IERF International Ministry
- Hanna Women Ministries

RELIEF
- Orphanage
- Child Development Centers
- Education (U.C.L.I. Schools)
- Widows & Lepers Care
- Medical Assistance
- Help in Natural Calamity
- Flood Relief
- Mobile Medical Ministry
- Children Care Ministry

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు ప్రభువు నామమున శుభాభివందనములు.

'పరిశుద్ధత' మాస పత్రికను ఆదరిస్తున్న మీ అందరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. దేవుని కృపనుబట్టి మరలా ఈ సంపాదకీయం రాయడానికి దేవుడిచ్చిన అవకాశాన్నిబట్టి దేవునికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటు న్నాను. గత నెలలో హైదరాబాద్ అపోల్లో హాస్పిటల్‌లో నాకు గాల్‌బ్లాడర్ ఆపరేషన్ దేవుని కృపనుబట్టి విజయ వంతముగా జరిగినది. నా కుమారులు, కోడళ్ళు, కుమార్తె, అల్లుడు, మనుమలు, మనుమరాళ్ళు నన్ను కంటికి రెప్పలా చూసుకున్నారు. నా ఇద్దరు కోడళ్ళ పరిచర్య నాకు ఇంకో ఇద్దరు కూతుళ్ళు ఉన్నారనిపించేలా ఉంది. నేను హైదరాబాద్ వెళ్ళినప్పటి నుండి నాకు ఆపరేషన్ జరిగి తిరిగి ఇంటికి వచ్చే వరకు నా పెద్ద కుమారుడు సామ్రాట్, కోడలు కమల, చిన్న కుమారుడు పరాక్రమ్, కోడలు ప్రసన్న నాతోనే ఉన్నారు. వారి ప్రేమ మరువలేనిది. వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకొనుచున్నాను. వారు నాతో లేకపోతే నేను ఇంత త్వరగా కోలుకోగలిగేవాడిని కాదు. అంతేకాక, వేసవి సెలవల్లో హాస్టలు పిల్లలు అందరూ ఇళ్ళకు వెళ్ళిన తరువాత ఇలా జరగటం చాలా వరకు దేవుడు నాకు మేలు చేసినట్లే. దేవుడు నాకు చేస్తున్న మేలులు విషయమై దేవునికి కృతజ్ఞలు తెలియజేసుకుంటున్నాను. మీ అందరి ప్రార్ధనల వలన ఇప్పుడు నేను పూర్తిగా కోలుకొని సంఘమును, స్కూలును, హాస్టలును చూసుకోగలుగుతున్నాను.  పాఠకులందరికీ నా కృతజ్ఞతలు. దేవుడు మిమ్మును దీవించును గాక!

దయచేసి చందా కట్టని వాళ్ళు, మీ సంవత్సర చందా కట్టి పత్రిక అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరు చున్నాను. మీరు నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేయదలచి నట్లయితే మా అకౌంట్ నంబర్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యండి. K. Joseph,  A/c  No.  10957380353, SBI Main Branch, Ongole, IFSC Code SBIN0000890. మీరు ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే దయచేసి మాకు 9440217726 నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా  మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమెన్!

–ఎడిటర్

**K. Joseph,  SBI Main Branch, Ongole**
**A/c No. 10957380353**

| సీరియల్ నంబరు | |
|---|---|

సీరియల్

# తిమోతి

9

**(అపొస్తలుడు మూడవభాగం)**

**– కొడవటికంటి**

రాత్రి పదకొండు గంటలైంది. చంద్రుడు అప్పుడే పైకి వస్తున్నాడు. అందువల్ల చాలా ఆహ్లాదకరంగా అనిపించింది. తిమోతి లుస్త్ర వదలి ఇప్పటికి దాదాపు నాలుగు నెలలైంది. చాలా వరకు అవ్వ లోయీ జ్ఞాపకాలు బాధించటం లేదు. ఫిలిప్పీలో పౌలు సీలలకి జరిగిన అనుభవం తర్వాత కొంతకాలం లూదియ ఇంట్లో సహ వాసం ఈ రకమైన జీవితానికి అలవాటయింది. తను యౌవ్వనుడైనను, అపొస్తలుడంత చురుకుగా లేదని అనిపించింది. సీల నడివయస్సు మనిషి ఆయన మిత భాషి అలానే ఆయన హృదయంలోని భావాలు కూడా కనిపెట్టలేము అనుకున్నాడు తిమోతి. పౌలు సీల నిద్ర పోయారు. తాను మాత్రం పడవ వారితో మాట్లాడుతూ ఉన్నాడు. రాత్రికి కాని బెరయ చేరవచ్చు గాలివాటంగా ఉన్నందున తెరచాప లేపి నావికులు విశ్రాంతిగా కూర్చు న్నారు. రాత్రి ప్రొద్దుపోయిన తరువాత బెరయ రేవుకు చేరారు. బెరయ చిన్న పట్టణమైనప్పటికీ చాలా అందం గాను, శుభ్రంగాను ఉంది. యూదుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నా సమాజమందిరం ఊరి మధ్యలో ఉంది. ఆ రాత్రి సమాజ మందిరంలో ప్రవేశించారు. సమాజ మందిరం అందంగాను చుట్టూ మంచి పూలతోట ఉంది. ఉదయం అపొస్తలులను చూడటానికి పట్టణంలో ఉన్న యూదులందరూ స్త్రీలతోను, పిల్లలతోను కలిసి వచ్చారు. యెరూషలేము నుండి వచ్చిన వారిని, వారు చాలా గౌరవంగా పరామర్శించారు. పౌలు మొదటిగా యేసే క్రీస్తని ప్రకటించినప్పుడు వారందరూ బహు ఆసక్తిగా వాక్యం విన్నారు. అక్కడ అధిక సంఖ్యాకులు విద్యాధికులు. అందువల్ల పౌలు చెప్పిన విషయాలన్నీ ఆలాగున్నవో లేవోనని లేఖనములు పరిశోధించడం ప్రారంభించారు. ఆ పట్టణంలో విద్యావంతులైన యూదు లందరూ స్త్రీ పురుషులు ప్రభువు వాక్యం సంతోషంగా పరిశీలించి అంగీకరించారు. థెస్సలొనీక సమీపంలో ఉండుట వలన ఆ పట్టణం ప్రతిదినం వ్యాపార సంబంధాలు కలిగి యుండుట వలనను బెరయలోని సంగతులు థెస్సలొనీకకు త్వరగా తెలుస్తుంటాయి. అదే విధంగా ఇరవై రోజులు గడచిపోక ముందే థెస్సలొనీక నుండి జనాకన్ మనుష్యులు బెరయ వచ్చి విద్యా హీనులైన యూదులను తమ పక్షమున చేర్చు కొని వారికి ధనాశ చూపించి ప్రతి కూటములోను అపొస్త లుడైన పౌలును ఎదిరించే వారినిగా ఉంచారు. రోజులు గడిచేకొద్దీ వారి అల్లరి పెరుగుతూ వచ్చింది. ఒకరోజు రాత్రి సోపత్రు అనే విశ్వాసి మరి కొందరితో కలసి పౌలు యొద్దకు వచ్చారు. వెంటనే సిద్ధపడమని బ్రతిమిలాడారు. పరిస్థితి చాలా విషమించిందని ఆ రాత్రే ప్రయాణం చేశారు. సీలని ఇంట్లోనే ఉంచి తిమోతి పౌలు సామాను భుజానికి కట్టుకొని సోపత్రుతోను ఇంకా ఇద్దరు సహోదరులతో కలసి కాలినడకను నాలుగు మైళ్లు ఈజియన్ అనే గ్రామము చేరే వరకు ఎవరి కంటబడ కుండ గబగబ నడిచారు. అక్కడ నుండి ఒక బగ్గీని మితిలేనే అనే సముద్రరేవు గ్రామానికి మాట్లాడుకున్నారు. అయితే తిమోతి వెనుతిరిగి లూకా యొద్దకు వచ్చాడు. కొంతకాలం బెరయలో ఉండి క్రొత్తగా ఈ మార్గమునం గీకరించిన వారికి సువార్తనందించవలెనన్నది పౌలు సూచన. మితిలేనే నుండి ఏథెన్సు నగరానికి ఓడలో ప్రయాణం. సహోదరులు ఏథెన్సులో పౌలుని వదలి తిరిగి మూడవ రోజున బెరయవచ్చి తిమోతిని కలిసి కొని ఏథెన్సు ప్రయాణము, క్షేమ సమాచారం తెలియ

జేశారు.  తిమోతిని థెస్సలొనీకకు వెళ్లి అక్కడి సంగతులు తెలిసికొని బెరయకు వచ్చి ఏథెన్సులో తనను కలిసి కొనవలెనని పౌలు చెప్పినట్లుగా చెప్పారు. కనుక మరు నాడు తిమోతి థెస్సలొనీకకు ప్రయాణమై పదిరోజులు అక్కడి సహోదరులతో ఉండి తిరిగి బెరయకు వచ్చాడు. పౌలు ఏథెన్సులో అడుగుపెట్టిన తరువాత కలిగిన భావన వర్ణనాతీతం. ఈ పట్టణం అన్ని రకాలైన మానసిక పరి వర్తనకు మూలం. ఇక్కడ జరిగినన్ని యుద్ధాలు మరెక్కడా జరగలేదేమోననిపిస్తుంది. సమాజమందిరం సముద్రానికి పడమరగా, పట్టణానికి ప్రత్యేకమైన యూదయపాలెంలో ఉన్నది. రహదారులన్నీ శుభ్రంగా ఉన్నాయి. ప్రజలు కూడ ఎక్కువభాగం చదువుకున్న వారివలె కనిపిస్తున్నారు. ఎవరూ పెద్దగా మాట్లాడటం లేదు కాని అక్కడక్కడ ఇళ్ల ముందు గాని, పానశాల వద్దకాని కూర్చుని గంభీ రంగా మాట్లాడుకుంటున్నారు. సమాజ మందిరపు అధి కారి గౌరవంగానే ఆహ్వానించాడు. ప్రధాన వ్యాపార కూడలి దగ్గరలోనే ఉంది. ఉదయం, సాయంకాలం మాత్రమే వ్యాపారలావాదేవీలు జరుగుతాయి. మధ్యాహ్నం నుండి సాయంకాలం వరకు విపరీతమైన ఎండ. మొదటి సబ్బాతు దినాన పౌలు చేసిన ప్రసంగంతో పట్టణంలోని యూదులందరిలో అలజడి ప్రారంభమైనది. మరునాటి నుండి యూదులలో భక్తిపరులైన కొందరు పౌలు బస యొద్దకు రావటం మొదలైంది. ఇక్కడ యూదులు వారి మతాన్ని గురించి ఎక్కువగా పట్టించుకోరు. సబ్బాతు దినాన సమాజ మందిరానికి వెళ్ళి రావడంతోనే వారి మతం పూర్తి అవుతుంది. ఏథెన్సు వారిలో ఎక్కువగా ఎపి కూరీయులు కనిపించారు. ఇప్పటికి 300 సం॥ల క్రితం ఎపికూరస్ అనునతడు దీనికి కర్త. సృష్టి మొత్తం అణు వులచే నిర్మితమని దీనికి దైవత్వమునారోపించక బ్రతికి నంత కాలంలో మనం ఎంత సుఖం అనుభవించగలమో అంత అనుభవించాలనేది వీరి విశ్వాసం. అయితే వీరి సిద్ధాంతాన్ని ఒప్పుకోని వారు స్తోయికులు. వీరు జినో అనబడే ఒక కుప్రీయుడైన వేదాంతి యొక్క శిష్యులు. ఇప్పటికి 30 సంవత్సరాల క్రితమే ఈ సిద్ధాంతం స్థాపిం చాడు. కర్మ సిద్ధాంతాన్ని విశ్వసిస్తారు  గాని  పునరుత్థా నమును అంగీకరించరు. వీరిద్దరు కాక ఇప్పటికి 500 సంవత్సరాల క్రితం జీవించిన సోక్రటిస్ శిష్యులు, ప్లేటో శిష్యులు కూడా ఉన్నారు. వీరందరూ ఏదో ఒక సమయంలో ప్రతిరోజు పౌలు దగ్గరకు వచ్చి తర్కిస్తుండేవారు. వీరందరిలో స్తోయికులు ఎక్కువ పట్టు దలతో ఉన్నారు. ఏథెన్సు పట్టణానికి పడమరనున్న 'హిమట్టస్' కొండ 'ఈజిస్' ద్వీపంలో ఉంది. సూర్యుడు ఆ కొండ ప్రక్కగా కృంగేటప్పుడు ఆ అందమైన దృశ్యం ప్రపంచంలో మరెక్కడా కనిపించదేమో అనిపిస్తుంది. పట్టణంలో నాలుగు మైళ్ళు అందమైన కాషాయరంగు మిద్దెల మీద పాలరాతి కట్టడాల మధ్య నడిస్తే అక్రొ పొలిస్ అనే కొండవద్దకు చేరతాము. దానిమీద నుండి చూస్తే చరిత్ర ప్రసిద్ధి గాంచిన పార్ధవాన్ స్తంభాలు సూర్యకాంతికి ధగధగ మెరుస్తూ దర్శనమిస్తాయి. ఏథెన్సు పట్టణానికి ఇంత ప్రాముఖ్యత కలిగియుండుటకు అది గ్రీసువారి యొక్క ముఖ్యపట్టణమై యుండుటయే కాక అది కట్టబడిన తీరు కారణమని అనుకున్నాడు పౌలు.

తన బసయొద్దనున్నప్పుడు మధ్యాహ్నం వరకు సూర్యుని కిరణాలు అక్రొపొలిస్ మీద నుండి ప్రతిబింబించటం చూడటం ఒక అనుహ్యమైన అనుభూతిగా భావించాడు. పట్టణంలోని ప్రతి ఇంటి చుట్టూ పూలతోటలు అందంగా పెంచబడుచున్నవి. ప్రతి వీధి మొదలులో ఒక దేవాలయం ప్రపంచంలో  పేరు పొందిన అందరి దేవుళ్ళకు అక్కడ దేవాలయాలు, బలి పీఠాలు ఉన్నాయి. రెండురోజులకొకసారైనా పౌలు ఏథెన్సు పురవీధుల్లో సంచరిస్తూ ఉండేవాడు. ఒకరోజు అక్రొ పొలిస్ కొండ వెనుకనున్న పట్టణంలో ప్రవేశించి నప్పుడు ఒక వీధి చివరలో దేవాలయం లేకుండా కట్టబడిన బలిపీఠం చూశాడు. దాని క్రిందభాగంలో

ఒకరాతి పలక మీద 'తెలియబడని దేవునికి' అని చెక్కబడి వుంది. అది చూచినప్పుడు పౌలు హృదయం పరితాపం పట్టలేక పోయింది. సీల, తిమోతి కొరకు ఇంకా ఎంతకాలం ఎదురు చూడాలి? ఈ పట్టణంలో ఇంతకాలం తనను దేవుడు ఎందుకు నిలిపివుంచాడో అని నిట్టూర్చాడు. ఆ రోజు ఉదయాన్నే సమాజమందిరం యొక్క అధికారి ఇద్దరు మనుష్యులతో కలిసి పౌలు బసకు వచ్చాడు. అరేయొపగు సభ యొక్క భటులు అని చెప్పాడు. వారు అరేయొపగు సభకు ఆహ్వానించారు. అరిస్ దేవత కొండ అని అర్థము. అక్కడ సభ యొక్క న్యాయాధిపతులు అవసరమైన సంధర్భాల్లో రాత్రివేళ సమావేశం అవుతారని చెప్పారు.

సాయంకాలం అయిదు గంటలకు బయలుదేరి ఎగువ పట్టణంలో ప్రవేశించినప్పుడు అరేయొపగు కొండ దాని మీద అరిస్ దేవత యొక్క దేవాలయం ఎత్తుగా ఆకాశంలోకి చొచ్చుకొని పోయినట్లుగా కనబడింది. ఆ కొండ దగ్గరగావచ్చి రాతి మెట్లు ఎక్కుతూ దేవాలయాన్ని సమీపించినప్పుడు ఇంకాముందుకు వెళ్ళటానికి భయమేసింది. ఇక్కడి ఆచారాలు తనకు తెలియవు కదా అని. వెనక్కి తిరిగి ఏథెన్సు పట్టణం చూస్తే ఆశ్చర్య మేసింది. తాను ఊహించిన దానికంటే కొండమీద నుండి చూస్తే పట్టణం ఇంకా పెద్దదిగా అనిపించింది. మరలా వెనక్కు తిరిగి దేవాలయాన్ని చూస్తే అప్పుడే ఆకాశం నుండి దిగివచ్చి ఈ కొండమీద ఆగిపో యినట్లుగా అనిపించింది. కొంచెం అలసిపోయి నట్లు అనిపించి ఎడమ ప్రక్కన ఉన్న ఒక రాతి బల్లమీద కూర్చున్నాడు. ఇప్పటికి దాదాపు 600 సంవత్సరాల క్రితం ఈ పట్టణం కొరకు ఇష్టపూర్వకంగా ప్రాణం వదలుకొన్న సోక్రటీసు మాటలు "ఏ దేవాలయ మైనను సుళువుగా సమీపించలేని ప్రదేశంలో కట్టబడ వలెను. భక్తులు ఆలయంలో ప్రవేశించేటప్పటికి వారి హృదయం శుద్ధిపడుతుంది" అన్న మాటలు జ్ఞాపకానికి వచ్చాయి. ఈ దేవాలయం మనస్సును ఆకర్షించినంతగా మేధస్సును ఆకర్షించదను కున్నాడు. ఆ కొండనుండి క్రిందకి చూస్తే కొండ దిగువలో కుడివైపుగా మెట్లు కనిపించాయి. పౌలు కొంచెం క్రిందికి దిగి ఆ మెట్లు మీదుగా వెళ్తే విశాలమైన సభాస్థలం కనిపించింది. అప్పటికే దాదాపు వందమంది రాతి ఆసనముల మీద కూర్చుని తర్కించుకుంటున్నారు. పౌలు నిశ్శబ్దంగా ఒక ఆసనం మీద కూర్చుని ఉన్నాడు. ఒక గంట తర్వాత దీపాలు తీసుకొని వచ్చి ప్రతి స్థంభానికి ఒకటి తగిలించారు. కొంతసేపటికి అందరూ నిశ్శబ్దమయ్యారు. పౌలు అటు వైపు చూస్తే అయిదుగురు న్యాయాధిపతులు కొంచెం ఎత్తుగా ఉన్న వేదికపైకి వచ్చారు. అందరూ లేచి నిలబడి మరలా కూర్చున్నారు. ఉదయాన్నే తన కొరకు వచ్చిన భటులు బయటనుండి లోపలికి వచ్చి న్యాయధిపతులకు నమస్కరించారు.

''ఆయన ఇంటి వద్ద లేరు'' అని చెప్పారు వినయంగా. తన కొరకు తన బస యొద్దకు వెళ్ళి ఉంటారని పౌలు తన ఆసనం మీద నుండి లేచి నిలుచున్నాడు. అందులో ఒకరు "మీరు అంతియొకయ పౌలుగారా?" అని అడిగాడు సంతోషంతో తృప్తిగా. పౌలు వంగి నమస్కారం చేశాడు ఔనన్నట్లుగా. అలాగే నిలబడి సభికుల వైపు చూశాడు. వారిలో స్త్రీలు కూడా ఉన్నారు.

**(సశేషం)**


**మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు**

| | |
|---|---|
| **Name** | **: K. Joseph** |
| **A/c Number** | **: 10957380353** |
| **Bank** | **: State Bank of India Main Branch, Ongole** |
| **IFSC Code** | **: SBIN0000890** |

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్‌సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.



రెవ.డా॥ కె.జోసఫ్

2

# శాశ్వత రక్షణ

### (రక్షణ యొక్క శాశ్వత భద్రత)

తాను నిజంగా రక్షణలో ఉన్నాడా? లేదా? తను నిత్య జీవములో ప్రవేశిస్తాడా? లేదా? అని తిరిగి జన్మించిన ప్రతి విశ్వాసి ఏదో ఒక సమయాన సందేహపడుతూ వుంటాడు. ఆయనను వ్యక్తపరచుచు సృష్టిని ఏలుట కొరకై దేవుడు తన స్వరూపమందు తన పోలిక చొప్పున మానవులను సృష్టించాడు. అయితే ఆ స్వరూపాన్ని ఆ ధన్యతను మానవుడు పోగొట్టు కున్నాడు. అపారమైన ప్రేమగల మన తండ్రియైన దేవుడు క్రీస్తులో మనము తిరిగి ఆ అధికారం ఏలుబడి పొందవలెనని సంకల్పించాడు. ఇదే ఆశ్చర్యకరమైన ప్రేమ అంటే. అయితే ఈ ఏలుబడికి అవసరమైన క్రీస్తు స్వరూపమును మనము పొందకుండా సాతానుడు మనలను అడ్డుకుంటున్నాడు. కీలకమైన ఈ సంగతుల దృష్ట్యా ప్రతి విశ్వాసి యొక్క రక్షణ భద్రపరచబడియున్నదని ఋజువు చేసే స్పష్టమైన వాక్య భాగాలను పరిశీలిద్దాం. ఏదేను తోటనుండి బహిష్కరింపబడిన ఆదాము స్వరూపమందు పాప స్వభావముతో మనము జన్మిం చాము (ఆది.5:3; 6:11-12). అయితే తన స్వరూపమందు తన పోలిక చొప్పున తన చేతులతో చేయబడిన మానవుడు నశించిపోవుట దేవుని చిత్తము కాదు. దుష్టులు మరణము నొందుటచేత నాకేమాత్రమైన సంతోషము కలుగునా? వారు తమ ప్రవర్తనను దిద్దుకొని బ్రతుకుటయే నాకు సంతోషము (యెహె.18:23) అని సెలవిచ్చిన దేవుడు మనలను నశింప జేయడు. నశింప జేయటము సాతానుని వుద్దేశము. సర్వకాల జ్ఞానముగల ఆది అంతములేని దేవుడు జగత్తు పునాది వేయబడక ముందే ఈ రక్షణ ప్రణాళికను క్రీస్తుయేసులో సంకల్పించి సిద్ధము చేశాడు (ఎఫె.1:4,5). అందుకే సాతాను ఆదాము ద్వారా మరణము తెస్తే దేవుడు తన మహాకృపలో క్రీస్తునందు మనలను మరలా జన్మింపజేసి (అంత మాత్రమేకాక) సాతాను కార్యమును త్రిప్పికొట్టాడు. దేవుడు తన ప్రియ కుమారుడైన క్రీస్తునందు ఆత్మ సంబంధమైన శక్తిగల ప్రతి ఆశీర్వాదమును మనకు అనుగ్రహించాడు (ఎఫె.1:3). ఆదిమ గ్రీకు భాషలోని మూలవాక్యములో ఈ మాట వ్రాయబడినది. దీనికి వివాదంలేదు. ఈ ఆశీర్వాదము భూమి మీద మన జీవన ప్రయాణంలో క్రమంగా నెరవేర బడుతుంది. అయితే యుగాంతములు చూడగలిగిన దేవుని దృష్టిలో అన్ని నెరవేరియున్నవి. అంటే మన రక్షణ కార్య క్రమము పూర్తయి వున్నదన్నమాట. జగత్తు పునాది వేయబడక ముందే రక్షణ కార్యక్రమం సిద్ధం చేయుట రక్షణ కార్యక్రమము పూర్తయియున్నవి. మొదలగు సంగతులు మన జ్ఞానమునకు మించినవి కాబట్టి వాటి విషయం మనం బుర్ర బద్దలు చేసికొన కూడదు. నమ్మటమే మన వంతు. అసలు తండ్రియైన దేవుడు మనలను శాశ్వతముగా క్రీస్తునందు పదిలపరచాడు (1కొరిం. 1:30). ఇక మనం నశించేదెక్కడ? పరమ తండ్రి మనలను జగత్ పునాది వేయబడక ముందే ఏర్పరచుకున్నాడు. ఏ సహా యము నిరీక్షణ లేని వీధుల వెంట తిరిగే పిల్లలు కొన్నిసార్లు రక్షింపబడి, ప్రేమ ఆదరణ చూపే ఇండ్లలో చేర్చబడినట్లుగా క్రీస్తు ద్వారా మనలను తన కుమారులగుటకు ముందుగానే (జగత్ పునాది వేయబడక ముందే) దేవుడు నిర్ణయించు కున్నాడు (ఎఫె.1:4-6). కుమారత్వమనగా మనము ఏ స్వరూపములో సృష్టించబడినామో ఆ క్రీస్తు యేసు స్వరూప ములోనికి ఆత్మీయమైన పరిపక్వములో రూపాంతరము పొందుట (ఆది.1:26,27). ఇది మనము ఎంతో సంతోషించవలసిన విషయము. బాగా ఆలోచించండి. ఎందుకంటే జగత్ పునాది వేయబడక ముందే దేవుడు మనలను తన కుమారులుగా ఏర్పరచుకొనుటలో ఆనందించాడు. దేవునికి స్తోత్రము కలుగును గాక! సృష్టికర్తయైన దేవుడు తన చిత్తానుసారముగా తన సంకల్పము చొప్పుననే సమస్తము చేయుట ఇక్కడ మనము చూస్తున్నాము (ఎఫె.1:5). 'నా ఆలోచన నిలుచును, నా చిత్తమంతయు నెరవేర్చుకొనెద ననియు' మరియు 'నేను చేయగా ఆటంకపరచు వాడెవడు?' అని యెష.46:10లో దేవుడు సెలవిస్తున్నాడు. సర్వశక్తిగల

దేవుడు జగత్ పునాది వేయబడక ముందే శాశ్వతమైన రక్షణలో ఏర్పాటు చేసుకొని, తన స్వరూపములో నిర్మించి, వారి కొరకు తన కుమారుని సైతము బలిగా అర్పించి సంపాదించిన తన జనాంగమును పోగొట్టుకుంటాడు అని చెప్పుట అజ్ఞానము, అవివేకము, అవిశ్వాసము కాదా? దేవునితో కూడా ఉండే మహా భాగ్యమంతటిని వదలి ఆకాశమహాకాశముల నుండి దిగి, మహిమ స్వరూపమును వదిలి, ఎన్నికలేని మట్టి శరీరము ధరించి, రిక్తునిగా, దాసునిగా ఈ లోకములో జీవించి మూడున్నర సంవత్సరాలు తన శాంతి మార్గములతో మానవులను ఉత్తేజపరచి, పాపులచేత అవమానించబడి, పిడి గుద్దులు గుద్దించుకొని, అరచేతులతో కొట్టించుకొని, కొరడాలతో కొట్టించుకుంటూ వీధుల వెంట సిలువ మోసి, ఉమ్మి వేయించుకొని, తాను మోసిన సిలువ మీదే, ముళ్ళ కిరీటముతో మూడు సీలల మీద వ్రేలాడి తన గొర్రెల కొరకు (మన రక్షణ కొరకు) ప్రాణము పెట్టిన యేసు (దేవుడు) తన అమూల్యమైన రక్తమును ఇచ్చి మనలను సంపాదించుకొనిన యేసు, మనలను పోగొట్టుకుంటాడు అని చెప్పుట అవివేకం కాక ఏమవుతుందో మీరే చెప్పండి (యోహా. 10:28). అంటే మన యేసు తన అమూల్యమైన రక్తమునిచ్చి సంపాదించు కొనిన మనలను సైతాను వచ్చి దొంగిలించి పోతుంటే ఊరుకుంటాడా? శక్తివంతుడైన యేసుని అలా ఊహించుకొనుట సిగ్గుకరం. దేవుడు కొందరిని నాశనమునకు నిర్ణయిస్తాడా? అని కొందరు ప్రశ్నిస్తారు. పరిశుద్ధ గ్రంథములో దీనికి జవాబు వుంది. చెవులు గలవారు విందురు గాక! దేవుడు ప్రేమయై యున్నాడు. 'కుమారుని యందు విశ్వసించువారు నశింపక నిత్యజీవం పొందునట్లుగా ఆయన తన అద్వితీయ కుమారుని అనుగ్రహించెను (యోహాను 3:16). దేవుడు నీతిమంతుడు దుర్మార్గుడు తన దుర్మార్గతలో నశించుట దేవునికి ఇష్టం లేదు. ఏ ఒక్కరూ నశించుట ఆయనకు ఇష్టం లేదని పేతురు వ్రాశాడు. కనుక దేవుడు కొందరిని నాశనమునకు ముందుగా నిర్ణయిస్తాడు అని చెప్పుట వివేకము అనిపించుకోదు. ఆదాము స్వభావంలో జన్మించిన వారు ఈ లోకములో తమ జీవితమును ఏ విధంగా నడిపించుకుంటారో అనేదాని మీద వారి భవిష్యత్తు ఆధారపడి వుంటుంది. ఈ విషయంలో సాతాను తోటలో హవ్వను మోసం చేసిన విధంగా మనకు సందేహం కలుగజేస్తూ దేవుని మీద అభాండములు వేస్తూ వుంటాడు. అటువంటి సందేహములకు తావియ్యక మన పట్ల అపారమైన ప్రేమ కలిగిన దేవుని సందేహింపక ఆయన మనకు కలుగజేసిన రక్షణయందు నమ్మిక వుంచుదాం. మనము నశించిపోవుట ఆయనకు ఇష్టము లేదు. కనుకనే జగత్ పునాది వేయబడక ముందే మనలను ఏర్పాటు చేసుకొని క్రీస్తులో భద్రపరిచాడు. అంతమాత్రమే కాక ఆయన కృపకు పాత్రులుగాను, ఇష్టులుగాను మనలను చేసుకున్నాడు (ఎఫె. 1:6). ప్రభువు నందు విశ్వసించిన ప్రియులారా! ఈ క్రింది ఉదహరణను ఒకసారి ఆలోచించండి. మీ హృదయములో యోచించుడి. పరిశుద్ధుడైన తండ్రికి, కుమారుడైన క్రీస్తు బహు ప్రియుడు. ఆయనను ఎల్లప్పుడూ అంగీకరిస్తాడు. ఆయనలో మనము ఉన్నాము కనుక మనము కూడా అంగీకరించబడ్డామన్న మాట. ఉదా: దేశాధ్యక్షుని ఆఫీసులోనికి ముందుగా అనుమతి లేకుండా ఎవరూ రాకూడదు. మన దేశానికి రాజేంద్రప్రసాద్ గారు అధ్యక్షులుగా ఉన్నప్పుడు జయప్రకాష్ నారాయణ అనే గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు రాజేంద్రప్రసాద్‌గారికి ప్రియమిత్రుడుగా వుండేవారు. ఆయన ఒకసారి రాజేంద్ర ప్రసాద్‌గారిని చూడవలసివచ్చింది. ఈ జయప్రకాష్‌గారికి ఆయనను కలిసికొనుటకు ఎల్లవేళల ప్రవేశం వుంది. అపాయింట్‌మెంట్ అవసరం లేదు. ఉదయం 10 గంటలకు జయప్రకాష్ నారాయణగారు అధ్యక్షుడైన రాజేంద్రప్రసాద్‌గారి ఆఫీసుకి తనతో ఒక ఆరుగురుని తీసుకొని వెళ్ళాడు. అప్పటికే ఆఫీసు ముందు చాలామంది అధ్యక్షుని కలవడానికి చాలా సేపటి నుండి వేచియున్నారు. కాని జయప్రకాష్ నారాయణ గారు తన ఆరుగురు సహచరులతో నేరుగాలోనికి వెళ్ళిపోయాడు. అప్పుడు అంతకు ముందు నుంచే అక్కడ వేచియున్నవారు ఆ గేటు దగ్గర వ్యక్తిని ఇదేమిటయ్యా అని అడిగారు. అప్పుడు ఆ కాపలాదారుడు రాజేంద్రప్రసాద్‌గారు జయప్రకాష్ నారాయణగారిని అన్నివేళలా అంగీకరిస్తాడు (లోపలికి రానిస్తాడు). ఆయనతో వచ్చిన వారికి కూడా ఆయననుబట్టి ఏ ఆక్షేపణ లేకుండా అంగీకరిస్తాడు అని చెప్పాడు. అలాగే తండ్రియైన దేవుడు మనలను క్రీస్తులో వుంచాడు (1కొరింథి. 1:30). క్రీస్తు మనలను తనలో ఉంచు కొని తండ్రి దగ్గరకు వెళ్ళాడు. మన జీవము ఆయన యందు భద్రపరచబడి యున్నది (కొలస్సి. 3:3). క్రీస్తు యేసు కల్వరిలో మరణించుట ద్వారాను, పునరుత్థానము ద్వారాను తండ్రి అయిన దేవుడు మన విషయమై సమాధాన పరచబడ్డాడు (1కొరింథి. 5:18). కనుక క్రీస్తుతో మనలను అంగీకరిస్తాడు. అలాగే క్రీస్తు మాట దేవుడు వింటాడు.

**(ఇంకావుంది)**

స్త్రీల విభాగము

# వంశావళిలోని స్త్రీలు



శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

క్రొత్త నిబంధనలో మత్తయి సువార్త మొదటి అధ్యాయములో యేసుక్రీస్తు వంశావళి ఉంది. అక్కడ, "అబ్రాహాము ఇస్సాకును కనెను, ఇస్సాకు యాకోబును కనెను..." అంటూ వ్రాయడం జరిగింది. పురుషులే కన్నారా? దేవుడిచ్చిన శాపాన్ని భరిస్తూ వేదనతో కష్టపడి పిల్లలను కనిన భార్యల పేర్లు ప్రస్తావించలేదే! అయినా ఆ వంశానుక్రమంలో ఐదుగురు స్త్రీల పేర్లు ఉండడం విచిత్రంగా కనబడుతుంది. వారు తామారు, రాహాబు, రూతు, బత్షెబ, మరియ. వీరి చరిత్రలు చూస్తే బొత్తిగా ఎన్నదగినవి కావు. పైగా నీచమైనవి. అసలు స్త్రీలే తక్కువవారుగా ఎంచబడినపుడు ఈ నీచ ప్రవర్తన కలిగిన స్త్రీ వంశావళిలోనికి ఎలావచ్చారు? అదికూడా పరిశుద్ధుడైన రక్షకుని వంశావళిలోకి ఎలా వచ్చారు?

తామారు – భర్త చనిపోయిన తరువాత మామ ద్వారా బిడ్డలను కనిన స్త్రీ. ఆది:38

రాహాబు – ఒక వేశ్యాజీవితము జీవించిన స్త్రీ. యెహోషువ: 2.

రూతు – విగ్రహారాధికులై శాపగ్రస్తుడైన మోయాబీయుల కుమార్తె. రూతు:10.

బెత్షెబ – భర్త బ్రతికి ఉండగానే దావీదుతో గడిపిన స్త్రీ. 2సమూ:11

మరియ – అతి పవిత్రురాలే కాని పేదరాలు, లెక్కించదగిన స్త్రీ కాదు.

పవిత్రమైన స్త్రీకే విలువలేని పరిస్థితుల్లో సత్ప్రవర్తన కూడాలేని ఈ స్త్రీలకు పరిశుద్ధుడు, పవిత్రుడు, పాపుల రక్షకుడు ప్రభువైన యేసుక్రీస్తు వంశావళిలో ఎలాచోటు దొరికింది? అసలు వారి వంశంలో పరిశుద్ధుడైన ప్రభువు ఎలా జన్మించాడు? విచిత్రంగానూ, వింతగానూ ఉండడం సహజమే! సర్వశక్తుడైన దేవుడు ఈ లోకానికి రక్షకునిగా రావాలంటే ఏ విధంగానైనా రావచ్చు. కాని ఒక స్త్రీని రక్షకుని రాకకొరకు ఉపయోగించుకోవడం ఆశ్చర్యంగా ఉంది. అదీ ఒక పేద రాలైన అనామిక. దేవుడు దయాదాక్షిణ్యములు గలవాడు, దీర్ఘ శాంతుడు, కృపాసమృద్ధి గలవాడు, దీనులను దరిద్రులను పైకి లేవనెత్తువాడు. విరిగి నలిగిన వారి ప్రాణమును ఉజ్జీవింపచేయ గలవాడు. వినయ మనస్సుగలవారి యొద్దను దీనమనస్సు గలవారి యొద్దను నివసించువాడు. పాపులను రక్షించుటకే ఆయన ఈ లోకానికి వచ్చాడు. 1తిమోతి 1:15. నశించిన దానిని వెదకి రక్షించుటకే ఆయన వచ్చాడు. లూకా 19:10. పాపులనే పిలువ వచ్చితిని గాని నీతిమంతులను పిలువరాలేదని ఆయనే చెప్పాడు. దీనులకు దరిద్రులకు దయాదాక్షిణ్యములు, కరుణా వాత్సల్యతలు చూపగలిగిన దేవుడు దీనస్థితిలోనున్న స్త్రీలను పాప పంకిలంలోకి జారిపడిన స్త్రీలను కనికరించాడు. లోక రక్షకునిగా ఉద్భవించడానికి ఒక స్త్రీని, దీనస్థితిలోనున్న ఒక పేదరాలిని సాధనంగా వాడు కొన్నాడు. స్త్రీకి శాపం 'వేదనతో పిల్లలను కనడమే!' కాని దానిని గొప్పవరంగా మార్చాడు దేవుడు. అది ఒక ధన్యతగా స్త్రీకి అనుగ్రహించాడు. స్త్రీ తల్లికావడం ఒక గొప్ప ధన్యత! మరియ కనిన కుమారుడు లోకరక్షకుడు–ఎంతోమందిని ఆదరించి, ఆకలితీర్చి, ఆరోగ్యమిచ్చి, ఓదార్చి, ప్రాణంపోసి, కనికరించిన కరుణా వాత్సల్యతలు గలవాడు. దేవుడు స్త్రీలకు ఇచ్చిన శాపాన్ని వరంగా మార్చుకోవాలంటే స్త్రీ తన బిడ్డలను భయభక్తులతో పెంచడానికి శ్రద్ధ వహించడం ఎంతో ప్రాముఖ్యమైనది. "నీవు లేచి రేయి మొదటిజామున మొఱ్ఱపెట్టుము. నీళ్ళు కుమ్మరించి నట్లు ప్రభువు సన్నిధిని నీ హృదయమును కుమ్మరించుము. నీ పసిపిల్లల ప్రాణము కొరకు నీ చేతులను ఆయన తట్టు ఎత్తుము'' విలాప.2:19 బిడ్డలను భయభక్తులలో పెంచగలిగినపుడు స్త్రీ శాపం వరంగా మారు

తుంది. పిల్లలు దుర్మార్గులైతే అది తల్లికి శాపమే కదా! యేసుక్రీస్తు ప్రభువు ఈ లోకానికి రక్షకునిగా జన్మిస్తూనే ఆయన మొదటచేసిన గొప్పకార్యం స్త్రీ శాపాన్ని, వరంగా మార్చడమే! అధమస్థితిలో, ఎన్నికలేని స్థితిలో, విలువలేని స్థితిలో నున్న స్త్రీకి లోకరక్షకుని లోకానికందించ గలిగిన స్థానాన్ని అందించడమే! స్త్రీ యెడల దేవుడు చూపిన ప్రత్యేక కృప 'ఇంత' అని వర్ణించడం ఎవరికి సాధ్యం? అందుకే ఎలీసబెతు వద్దకు వెళ్ళిన మరియ ఆత్మ సంపూర్ణురాలై పాడిన పాటలో "ఆయన తన దాసురాలి దీనస్థితిని కటాక్షించెను (లూకా 1:48) సింహాసనముల నుండి బలవంతులను పడద్రోసి దీనులనెక్కించెను", అని పాడింది. (52వ) ఆయన అంత కరుణా కటాక్షములు కలిగిన దేవుడు గనుకే వ్యభిచారమందు పట్టబడిన స్త్రీ, పాపాత్మురాలైన స్త్రీ, సమరయ స్త్రీ, మగ్దలేనే మరియ లాంటి అధమస్థితిలోనున్న స్త్రీలు రక్షింపబడ్డారు. ప్రపంచంలో స్త్రీ స్థానం ఏదైనా కావచ్చు. ఆమె అబల అయినా సమాన హక్కులు లేకపోయినా, స్వాతంత్ర్యం లేక పోయినా పర్వా లేదు. ఎందుకంటే యేసుక్రీస్తు ప్రభువు దృష్టిలో మహోన్నత స్థానాన్ని పొందగలిగింది. అందుకే ఆ కాలంలో స్త్రీలు యేసుప్రభువుకు ప్రత్యేక పరిచర్య చేసినట్టు చాల సందర్భాల్లో గమనించగలము.

ఆయన దేవుని రాజ్య సువార్తను తెలుపుచు, ప్రకటించుచు ప్రతి పట్టణములోను ప్రతి గ్రామములోను సంచారము చేయుచు రాజ్యసువార్తను ప్రకటించుచుండగా చాలామంది స్త్రీలు ఆయనతో కూడా ఉండి, తమకు కలిగిన ఆస్థితో కూడా ఆయనకు ఉపచారము చేసినట్టు వ్రాయబడి ఉంది. (లూకా 8:1-3). యేసు బేతనియలో కుష్టురోగియైన సీమోను ఇంట ఉన్నపుడు ఒక స్త్రీ మిక్కిలి విలువగల అత్తరు బుడ్డి తీసుకుని ఆయన యొద్దకు వచ్చి దానిని ఆయన తలమీద పోసింది. ఇస్కరియోతు యూదా సణుగుకొనినపుడు "ఈమె జోలికి పోకుడి. ఈమె నా విషయమై ఒక మంచి కార్యము చేసెను" అని ప్రభువు చెప్పాడు. ప్రభువు మీద ఆమెకుండే ప్రత్యేక ఆరాధనా భావము ఆ మంచికార్యం చేయడానికి ఆమెను పురికొల్పింది. యోహాను సువార్త 4వ అధ్యాయంలో తన పతనమైన జీవితాన్ని సవరించి, సరిచేసి, రక్షించిన ప్రభువుకొరకు తన దాహం మరచి, నీళ్ళకోసం తెచ్చిన కుండను కూడా విడిచిపెట్టి ఊరిలోనికి పరుగెత్తి అనేకులకు సువార్తనందించి అనేకులను ప్రభువుయొద్దకు నడిపించిన సమరయ స్త్రీ కృతజ్ఞత, ప్రభువు యెడల తనకున్న ఆరాధన గొప్పది. యేసు బేతనియ గ్రామమునకు వచ్చినపుడెల్లా ఆతిధ్యమునందించి ఆయనను ఆరాధించిన మార్త, ప్రభువు పాదముల యొద్ద కూర్చుండి ఉత్తమమైన మార్గాన్ని యెంచు కొని ప్రభువు ప్రశంసలందుకొన్న మరియ (లూకా 10:38-42) మన మెరుగనివారు కారు. యేసుప్రభువును సిలువకు అప్పగించినపుడు ఆయనను గూర్చి రొమ్ము కొట్టుకొనుచు దుఃఖించుచున్న చాలామంది స్త్రీలు ఆయనను వెంబడించినట్టు లూకా 23:27లో చూడవచ్చు. అప్పుడే ఆయన "యెరూషలేము కుమార్తెలారా! నా నిమిత్తము ఏడ్వకుడి, మీ నిమిత్తము మీ పిల్లల నిమిత్తము ఏడ్వుడి" అని చెప్పాడు. ఆ స్త్రీలు ఆయనను వెంబడించడమే కాదు, దూరము నుండి దుఃఖముతో ఆయనను చూస్తూనే ఉన్నారు. (మత్తయి 27:55). అంతే కాదు, ఆయనను ఏలాగు సమాధిచేసారో ఆయన దేహము ఏలాగువుంచబడెనో, ఎక్కడవుంచారో కూడా చూచిన తరువాతే వెళ్ళారు. (మార్కు 15:47, లూకా 23:56). ఆదివారమున ఇంకా చీకటిగా ఉన్నపుడు స్త్రీలు తాము సిద్ధపరచిన సుగంధద్రవ్యములు తీసుకొని సమాధి యొద్దకు రావడం, ఆయన దేహము వారికి కనబడనందున వర్ణింపనలవి కాని వారి దుఃఖంచూస్తే వారి భక్తి, ఆరాధనభావం కనబడుతూ వుంది. మగ్దలేనే మరియ అయితే సమాధి దగ్గరే దుఃఖపడుతూ కూర్చుండిపోయింది. యేసుప్రభువు కనబడగానే "రబ్బూనీ" అంటూ పిలిచిన పిలుపు ఆమె ఎంత ఆరాటంగా, ఆరాధనగా ఆయన పాదాల దగ్గర వాలిపోయిందో మనకు అర్థం అవుతుంది. "నేను ప్రభువును చూచితిని" సంతోషంతో గొంతెత్తి పలికిన పలుకు భూదిగంతముల వరకు వ్యాపించి ఉండవచ్చునేమో!మొదటిగ ప్రభువు పునరుత్థానుడై తిరిగిలేచిన 'సువార్త' చెప్పిన ఘనత స్త్రీకి దక్కడం ఎంత ధన్యకరం!

లోకానికి రక్షకునందించిందీ స్త్రీయే!

మొదటిగా సువార్తనందించిందీ స్త్రీయే!!

యేసుక్రీస్తు విలువలేని స్థితిలోనున్న స్త్రీకి మహోన్నత స్థితినందించి వారి ఆరాధనాభావాన్ని అందుకొన్నాడు.

**...మిగతా 21వ పేజీలో**

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

## విద్యను అమ్ముతున్న కాలంలో విద్యాదానం చేస్తున్న

# I.E.R.F. మిషన్ విద్యా సంస్థలు

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడిన సంస్థ)

**కృపాదానంగారి వీధి, క్లౌపేట, 6వ లైను, ఒంగోలు**

బీద బడుగు వర్గాల విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు గొప్ప సదవకాశం. త్వరపడండి I.E.R.F. సంస్థ గత **40** సంవత్సరాలుగా పేద బడుగువర్గాల అభ్యున్నతి కొరకు విద్యారంగంలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపట్టి రెసిడెన్షియల్ స్కూల్‌తో సమానంగా విద్యను అందిస్తుంది. గత ఏడాది మా **U.C.L.I.** స్కూల్‌నందు **10**వ తరగతిలో **95%** ఉత్తీర్ణత. అంతమాత్రమే కాక ఈ సంస్థలో చదివిన వారికి దైవానుగ్రహం కూడా మెండుగా లభిస్తుందని చెప్పటానికి ఋజువు ఈ సంస్థలో చదివిన వారు అనేకులు విదేశాలలో (అమెరికాలో) ఉద్యోగం చేస్తూ ఉండటం గమనార్హం. ఈ విధంగా పేద బడుగు వర్గాల అభ్యున్నతిని సాధిస్తున్న I.E.R.F. సంస్థ గత **4** సంవత్సరాలుగా **1,2,3** తరగతులకు ఉచితముగా కాన్వెంట్ స్థాయిలో ఇంగ్లీషు బోధన మొదలుపెట్టింది. పై క్లాసుల వారికి కూడా అతి తక్కువ ఫీజుతో ఇంగ్లీషు బోధన కలదు. టీచర్స్ ఇంగ్లీషు మాతృభాష అయిన ఇంగ్లండు దేశపు వారు కావటం ఇంకొక ప్రత్యేకత. మా స్కూలునందు ఎలిమెంటరీ పిల్లలు సైతం ఇంగ్లీషు మాట్లాడము గమనార్హం.

### మా స్కూలు ప్రత్యేకతలు

- ★ అన్ని తరగతుల విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కలదు.
- ★ 1,2,3 తరగతులకు ఇంగ్లండ్ దేశపు యువతులచే ఉచిత ఇంగ్లీషు బోధన.
- ★ విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం మరియు ఒక జత యూనిఫాం ఉచితంగా ఇవ్వబడును.
- ★ విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా ఉచిత హాస్టల్ సౌకర్యం కలదు.
- ★ కులమత సంబంధం లేదు ఎవరైనా బీదవారుగా ఉన్నవారు మా హాస్టల్‌లో చేరవచ్చును.
- ★ 1,2,3 తరగతులకు A/c Class Room సౌకర్యం కలదు.
- ★ ఎలిమెంటరీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ సదుపాయం మరియు ఫ్యామిలీ సపోర్టు కలదు.
- ★ స్కూల్లో చదువుతున్న పిల్లల తలిదండ్రులకు కష్టకాలంలో వైద్య, ఆర్థిక సహాయము కొరకు కృషి చేయబడును.
- ★ బాలికలకు ఉచితంగా G.N.M. నర్సింగ్, INTER శిక్షణ ఇప్పించబడును.
- ★ B.Sc. నర్సింగ్ వారికి స్వల్ప ఫీజులతో శిక్షణ.
- ★ 1 నుండి 10 వరకు అడ్మిషన్లు మే 6 నుండి మొదలగును. సీట్లు పరిమితం విచ్చేయండి.

మీ పిల్లల చక్కని భవిష్యత్ కొరకు, ఉన్నత విద్యాబుద్ధుల కొరకు, చక్కని క్రమ శిక్షణ కొరకు ఐ.ఈ.ఆర్.ఎఫ్. సంస్థలో చేర్పించండి.

సీట్లు పరిమితం కనుక ముందుగా సీటు రిజర్వ్ చేసుకొనవలెను.

ఇట్లు

**రెవ.డా॥ జోసఫ్ కొడవటికంటి,** కరస్పాండెంట్

సెల్ : **9676340371, 9704255416**

# దేవుడు-సిరి

మరియు దేవుడైన యెహోవా నరుని తీసుకొని ఏదేను తోటను సేద్యపరచుటకును, దాని కాచుటకును దానిలో ఉంచెను. దేవుడు మానవుని సృజించకముందే అతనికి కావలసినవన్నియు సిద్ధపరచాడు. భూమికి, సూర్యునికి, సముద్రానికి ఆయన కట్టడను నియమించాడు. అలోగే మానవుని మనుగడకు అతడు భూమిని సేద్యపరచాలి. అలా సేద్య పరచటంలోనే అతని శరీరానికి ఆరోగ్యం, మనసుకు ఆనందము నియమించాడు. తోటలో పండ్లు విస్తారముగా ఉన్నవి. వాటిని నిరభ్యనితరముగా తినమన్నాడు. అయితే సేద్యము చేసి తినాలి.

మనిషి జీవించటానికి ఆహారం అవసరం. ఆ ఆహారం పైనున్న ఆకాశము నుండి దిగిరాదు కాని, అతడు నిర్మించబడిన నేలమంటి, అతని కాళ్ళ క్రింద ఉన్న మంటినుండే అతనికి ఆహారం సిద్ధపరచబడింది. అతను విత్తనం నేలలో పెట్టాలి. ఆ పని అతను చేస్తే ఒక్క విత్తనం విస్తారంగా విస్తరించి, అనేకమైన విత్తనములుగా మారి అతనికి ఆహారమును, మరల అతను నేలలో విత్తుటకు విత్తనాన్ని ఇస్తుంది. చెట్టుకి పండ్లు ఉన్నవి కాబట్టి కడుపార తిని కంటినిండ నిద్రపోతే శరీరం ఒప్పుకోదు. భూమి మీద నివసించే మానవులు ఎక్కువ డబ్బు వైద్యానికి ఖర్చు చేసేవారు-తమ శరీరానికి సరిపోయే పనిని కల్పించనివారు. నేలలో విత్తనము మొలుస్తుంది అనే నమ్మకం కలిగి ఉండి నేలలో పూడ్చిపెడుతున్నాం. తన అవసరాలు తీరడానికి కావలసినంత డబ్బు మీద మనిషి దృష్టి ఉంచటంలేదు కాని, తను ఎంత దాచగలడో, భూమి మీద ధనవంతునిగా కనబడాలని తన శరీరానికి అనారోగ్యము తెచ్చేటంత డబ్బు సంపాదించుకోవాలని- ఆ అనారోగ్యము ఇతరులకు కనబడకుండా దాచుకోడానికి ఇంకా కొంత సంపాదిస్తారు. ఎక్కడ ఎంత దొరికితే అదంతా కూర్చుకోడానికి, అనారోగ్యమును, గుండెకు హానికరమైన ఆందోళనను ఎక్కువ మోతాదులో కూర్చుకొంటున్నాం. రేపటి దిన ఆహారం, అవసరాలు తీరాలంటే " నేడు నీ ఆహారమును నీళ్ళ మీద వేయుము. చాలా దినములైన తరువాత అది నీకు కనబడును'' అంటే నేలను దున్ని, నీరు పెట్టి, విత్తనము(మన ఆహారము) విసిరితేఅది కుళ్ళి, వేరు తన్ని, మొలచి నూరంతలుగా నీ దగ్గరకు వస్తుంది అని ప్రసంగి 11:1లో వ్రాసి, "మరల ఏడుగురికి భాగము పంచి పెట్టుకో! అలా పంచిపెట్టిన నీ సొమ్ము ఎలా ఫలించి నీ దగ్గరకు వస్తుందో నీవెరుగవు. సమస్తము జరిగించు దేవుని క్రియలు నీవెరుగవు" అంటున్నాడు జ్ఞానియైన సొలొమోను.

నీవు దేవుని నమ్మినట్లు సూచన ఏది? నీవు విత్తనము నేలలో విత్తినట్లు నీ సొమ్ము దేవునియందు విశ్వాసముతో పంచిపెట్టు. సామెతలు 11:16లో వెదజల్లి అభివృద్ధి పొందువారు కలరు. తగిన దానికన్నా తక్కువ ఇట్టి, లేమికి వచ్చేవారు కలరు. దేవుని వాక్యము అబద్ధము చెప్పదు. అతిశయోక్తిగా చెప్పదు. అది మనలను సమృద్ధిలోనికి నడిపించే సూత్రాలను తెలియజేస్తుంది. విశ్వాసము లేకుండా ఎవరు దేవునికి ఇష్టులుగా ఉండలేరు.

ధనము కావలసినంత ఉన్నా ఒకవేళ ధనాపేక్ష కలిగి సంపాదించినప్పటికి దేవుని చిత్తము లేకుండా దానిని అనుభవించుట మనకు చేతకాని పని. అందుకే పౌలు 1తిమోతి 6:17లో సుఖముగా అనుభవించుటకు సమస్తము మనకు ధారాళముగా దయచేయు దేవుని ఆరాధించవలెను కాని ధనాపేక్ష అనే విగ్రహారాధన వలన మనం ఎంత చేసిన ఎంత నటించినా చివరకు వెర్రివారమౌతాము

" మనుష్యులు వట్టి నీడవంటివారై తిరుగులాడుదురు. వారు తొందరపడుట గాలికే గదా! వారు ధనము కూర్చు కుందురు గాని అది ఎవరికి చిక్కునో వారికి తెలియదు.

# సాక్ష్యము

సహో. జాని, ఖమ్మం

**"నాయొద్ద విచారణ చేయనివారిని నా దర్శనమునకు రానిచ్చితిని. నన్ను వెదకని వారికి దొరికితిని. నేనున్నాను, ఇదిగో నేనున్నాను అని నా పేరు పెట్టబడని జనముతో చెప్పుచున్నాను" (యెషయా 65:1).**

దేవుడు మొదటిగా పై వాక్యమును నా జీవితము లో నెరవేర్చెను. ఎట్లనగా ప్రభువైన యేసుక్రీస్తు నాతో మాట్లాడుదినం వరకు యేసుక్రీస్తు గురించిగాని, రక్షణను గురించిగాని ఏ మాత్రమును నేనెరుగను. నేను జన్మంతోనే మహ్మదీయుడను. నా బాల్యదినములనుండి క్రైస్తవ్యమును తప్ప అన్ని మతములను అభిమానించేవాడ్ని. ఎందుకనగా క్రైస్తవ్యము, హైందవుల మహ్మదీయుల మరే ఇతర మతములన్నిటికంటే బహు తక్కువని అనుకునే వాడ్ని. గనుక యేసుక్రీస్తును నా మనస్సులోనే హీనపరచేవాడ్ని. కొన్నిసార్లు యేసుక్రీస్తు సిలువ వేయబడిన చిత్రపటములను చూచి, యేసుక్రీస్తు సిలువ వేయబడెను గనుక ఆయన ఎవరికి సహాయము చేయలేని శక్తిహీనుడని అనుకునేవాడ్ని. వీటన్నిటిని బట్టి యేసుక్రీస్తును ఒక అంటరానివానిగా అసహ్యించుకున్నాను. ఒక రోజు యేసు నామమునకు వ్యతిరేకముగా మాట్లాడాను. నేను పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దినాలలో తరగతి గదిలో నా తోటివిద్యార్థి యేసుక్రీస్తు దేవుడని చెప్పాడు. నేను, అందరు వినుచుం డగానే, క్రైస్తవుడైన అతనిని గద్దించి , "యేసుక్రీస్తే దేవుడని ఎందుకు చెప్పుచున్నావు? హైందవులకు, మహ్మదీయులకు దేవుడు లేడా? యేసుక్రీస్తును గురించి ఇక్కడ చెప్పవద్దు" అని కోపముతో గద్దించాను. అతడు అందరిముందు మౌనం గా ఉన్నాడు. ఆ దినాల్లో సువార్తను గురించిగాని, ప్రభువు బోధలను గురించిగాని నాకేమియు తెలియదు. యేసు క్రీస్తును గురించి తెలుసుకొనుటకు నేనెన్నడు ప్రయత్నిం చలేదు. ఎందుకనగా ఆయనపట్ల నాకు అయిష్టత యుండెను. నేను అతి సాధారణ మహ్మదీయ కుటుంబ ములో జన్మించాను. నా తల్లిదండ్రులకు విద్యలేదు. మాది పేద కుటుంబము. నేను పెరిగినది సాధారణ పల్లెటూరు. నా చిన్న వయస్సులో మా గ్రామములో మసీదు లేదు. ఖురానును బోధించువారుగాని, ఉర్దూ నేర్పించువారుగాని అందుబాటులో లేనందుచేత నా మతమును గూర్చిన కనీస జ్ఞానము ఆ దినాల్లో నాకు లేదు. నమాజు చేయువిధానము, నమాజు చేయునపుడు వల్లించు వచనములు నాకే మాత్ర ము తెలియదు. నా సొంత మతమును అనుసరించుటకు అల్లాను ఆరాధించుటకు నాకు ఎట్టి అవకాశమును లేదు గనుక హైందవ దేవతలను ఆరాధించుటకు మొదలుపెట్టాను. నా బాల్యదినముల నుండి అనగా, నాకు ఊహ తెలిసినప్పటి నుండి ఒక కోరిక ఉండేది. అదేమనగా, "దేవుడు నన్ను దర్శించాలి, దేవుడు నాతో మాట్లాడాలి". నా అతిచిన్న వయస్సు నుండి ఈ కోరిక ప్రారంభమై దినములు గడిచే కొలది తీవ్రమై నన్ను వేధించు చుండెను. గనుక నా అతిచిన్న వయస్సు నుండి ఆసక్తితో దేవుని వెదక నారంభించితిని. దేవునిగూర్చి తెలుసు కొనుటకు నేను ఎవరిని సంప్ర దించలేదు. దేవుడు ఎవరో, ఆయన ఎలా ఉండునో, ఆయన ఎట్లు కనబడునో ఎవరిని అడుగలేదు గాని, నాకు నేనుగా దేవుని వెదకుటకు ప్రారంభించితిని. దేవుని చూచుటకు హైందవ విగ్రహముల నాశ్రయించితిని. నా బాల్యమునందు అనుకోని రీతిగా మా ఇంటిలో దొరికిన అతిచిన్న ప్లాస్టిక్ విగ్రహమును నిలిపి, నమస్కరింప నారంభించితిని. అప్పుడు నాకు పదేండ్ల వయస్సు కూడ లేదని చెప్పగలను. ఏదో ఒక సంఘటన ద్వారానో, ప్రేరేపణ చేతనో దేవుని మీద నాకు నమ్మకము కలుగలేదు గాని మొదటిగా నా అంతరంగమునందే పుట్టెను. దేవుడు నాతో మాట్లాడవలెనని కోరుచుంటిని. ఎందుకనగా నేనిట్లు తలంచుచుండ డివాడను. ''నేను నిమిత్తమాత్రుడను, నేను ఏది చేయబూనినను దేవుని సహాయము అవసరము. ఈ సృష్టిలో ఏదో ఒక అదృశ్యశక్తియున్నది. దానిని నేను పట్టుకొన వలెను. ఆ అదృశ్యశక్తి ద్వారా నా జీవితములో నేనేదైనా

సాధించగలను". నేను దేవునిపట్ల అపారమైన నమ్మకము కలిగియుంటిని. నేను వయస్సులో ఎదుగుచున్న కొలది దేవునితో మాట్లాడవలెనను కోరిక అధికమ గుచుండెను. నా బాల్యమునందే నా తరగతిలో తెలివిగల విద్యార్థి గానుంటిని. చిన్ననాటి నా భవిష్యత్ ప్రణాళిక ఏమనగా, "నేను గొప్ప విద్యనభ్యసించవలెను. గొప్ప ఉద్యోగమును సంపాదించవలెను. గొప్ప పేరు ప్రఖ్యాతలు కలిగి జీవించవలెను. సమాజములో అనేక మందికి మేలు చేయు వానిగా యుండవలెను. అందును బట్టి అందరు నన్ను ఘనపరచుచుండవలెను". ఇట్టి గొప్ప భవిష్యత్ కొరకు కలలు కనే వాడ్ని. నా చదువుపట్ల ఆసక్తి ఉండేది, చెడ్డ స్నేహితులు నాకు లేరు. అల్లరి, పోకిరి చేష్టలకు దూరముగా నుండేవాడ్ని. ఆటల పట్లగాని, సినిమాలపట్లగాని ఆసక్తి నాకు లేదు. దేవుని చూడవలెనన్న ఆసక్తి మాత్రము దినదినము ఎక్కువగుచుండెను. ఒక్కమాట లో చెప్పాలంటే నా చదువుకంటే కూడ దేవుని గూర్చిన ఆలోచనలే నన్ను వేధించుచుండెను. ఎందుకనగా "సృష్టిలోని అదృశ్యశక్తి నాతో మాట్లాడవలెను, ఆ అదృశ్యశక్తి ద్వారానే నా కలలన్నీ ఫలించును" అను నిశ్చయతతో, ధృఢనమ్మకము తో ఉన్నాను.

ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువనారం భించితిని. అప్పుడు మా ఇంటి గోడలపై అనేక దేవతా చిత్రపటములను అలంకరించితిని. ప్రతివారము తల స్నానం చేస్తూ మందార పుష్పాలను వాటి ముందు ఉంచి, నమస్కరించేవాడ్ని. దినమునకు అనేకమార్లు దేవతా చిత్రపటముల యెదుట నిలచి, నా మనవులు వినిపించు చుంటిని. నా మనస్సులోని తలంపులను, ఆలోచనలను వివరించుచుండేవాడ్ని. దేవతలు ఏదో ఒక రూపమున నన్ను దర్శించి, నాతో మాట్లాడి, నా మనవులు తీర్చవలెనని మరి ఎక్కువగా కోరేవాడ్ని. నేను కూర్చున్నా, లేచినా, నడుస్తున్నా దేవతలను గూర్చిన సంగతులను తలంచేవాడ్ని. అనేకసార్లు ఏకాంతంగా ఉండి భక్తి పాటలను పరవశముతో పాడు తుండే వాడ్ని. ఇంటి గోడలపై అందమైన ముఖాలతో చిరునవ్వుతో కనిపించే దేవతా చిత్రపటములను చూచి సజీవంగా ఉండి, మౌనం వహిస్తున్నట్లుగా ఊహించేవాడ్ని. ఏదైనను ఒక కార్యము చేయవలెనని అడిగేవాడ్ని. చిన్న సూచనను చూపించమని, కలలోనైనా కనిపించమని కోరేవాడ్ని. నాకు జవాబు వచ్చేదికాదు. దీనికి కారణము నా భక్తి లోపమేనని సమర్థించుకునేవాడ్ని. ఇవన్నీ ఎందుకు చెప్తున్నాననంటే సృష్టిలోని అదృశ్యశక్తిని చూచుటకు నేను పడినపాట్లను వివరించుటకు ఒక పుస్తకమైనను చాలదని చెప్పగలను. దేవుని చూడవలెననిన అబద్ధమాడకూడదని, చెడుకార్యములు చేయరాదని, ఇతరులకు హాని చేయకూడ దని, జీవహింస చేయరాదని తలంచి జాగ్రత్త పడేవాడ్ని. భిక్షగాండ్రకు ఆసక్తితో కొంత దానము చేసేవాడ్ని. దేవతలను చూడాలంటే నాతో మాట్లాడాలంటే నేను పవిత్రముగా జీవించాలని భావించేవాడ్ని. గనుక నా తలంపుల విషయం లో ప్రవర్తన విషయంలో జాగ్రత్త వహించేవాడ్ని. అయినా అనేక విషయాలలో తప్పిపోయి, నేనెంత పవిత్రుడిగా జీవించగోరుదునో అంతగా దిగజారి మాటలలో తలంపుల లో అపజయము పొందేవాడ్ని. అన్ని విషయాలలో పవిత్రము గా ఉండుట నా వల్ల కాకపోయెను. పదవతరగతి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడనైతిని. 'పాలిటెక్నిక్ కోచింగ్' కొరకు ఖమ్మం పట్టణంలో 3నెలలు గడిపితిని. పేదవారైన నా తల్లిదండ్రులు చదవుపట్ల ఆసక్తిని బట్టి నన్ను చదివించుటకు పూనుకొనిరి. అయితే దేవునిపట్ల నాకున్న అపారమైన నమ్మకమునుబట్టి కొన్ని శ్లోకములు కలిగిన పుస్తకమును సేకరించితిని. నేను కోచింగ్ క్లాసులను అనేకమార్లు ఎగ్గొట్టి, హైందవ దేవాల యంలో విగ్రహముల ముందు కూర్చుని ఆ శ్లోకములను భక్తి శ్రద్ధలతో పఠించేవాడ్ని. అయినను నా పాఠ్య పుస్తకములను కూడ ఆసక్తితో చదువుచుంటినిగాని, నేను ఆరాధించే దేవతలు నాతో మాట్లాడి, నన్ను దర్శించవలెనని తీవ్రముగా రాత్రింబగళ్ళు తలంచుట చేత క్రమముగా జ్ఞాపకశక్తిని కోల్పోతిని. నేను చదువునది, వ్రాయునది జ్ఞాపకముండుట లేదు. చివరకు 'పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష'లో తప్పితిని. ఇంటర్మీడియట్‌లో చేరితినిగాని, జ్ఞాపకశక్తి లేనందున మరల ఇంటరు ప్రథమ, ద్వితీయ సంవత్సరముల పరీక్షలలో కూడ తప్పితిని. సృష్టి లోని అదృశ్యశక్తి నాతో మాట్లాడి నన్ను దర్శించుట ద్వారా గొప్ప విద్యను, గొప్ప పేరు ప్రఖ్యాతలను పొందగోరితి గాని,

దేవునిపట్ల నాకున్న అపారమైన నమ్మకము నా చదువును పాడు చేసినది. నేను జ్ఞాపకశక్తిని కోల్పోవుటచేత నా మనస్సు స్థిరముగా నుండుటలేదు. నా మూఢభక్తివలన నాలో అజ్ఞానం పెరిగిపోయినది. నా మూఢ విశ్వాసము వలన బుద్ధిహీనుడనై ప్రవర్తించుచుంటిని.నా తెలివి తక్కువ తనము బట్టి, మూర్ఖత్వమును బట్టి చింతించుటకు ప్రారంభించితిని. కొన్ని సమయములలో నన్ను నేను నిందించుకొనెడివాడ్ని. నా జీవితమును గూర్చి తీవ్రముగా ఆలోచించి, చింతించే వాడ్ని. 'అయ్యో! నాకెట్టి చెడ్డ అలవాట్లు లేవు. నా చదువుపట్ల ఆసక్తియున్నది. చదివినది గుర్తుండుట లేదు. నా తల్లిదండ్రులు కష్టపడి శాంతిగాని లేకుండెను. నాకు నెమ్మది లేక మనోవ్యాధిగ్రస్తుడనైతిని. నా మనోవ్యాధిని ఏ గొప్ప వైద్యుడును బాగుచేయలేడని ఎరిగియుంటిని. నిరాశతో ఏమి చేయలేని నిస్సహాయస్థితిలో నుండేవాడ్ని. నాకు ఎట్టి నిరీక్షణ లేకుండెను. దేవుని వెదకిన నా బాల్యదినములన్నియు నాకు దుఃఖమును, బాధను, వేదనను మిగిల్చినవి. వీటన్నింటికి కారణము నేను ఆరాధించిన దేవతలు బాధ్యులు కాదుగాని మితిమీరిన నా విశ్వాసము నన్ను అజ్ఞానునిగా చేసి జ్ఞాపకశక్తిని కోల్పోయి, విద్యను పాడుచేసుకునేంతగా దుస్థితికి నన్ను దిగజార్చెను. ఇది నా స్వయంకృతాపరాధము.

1991వ సం॥లో ఇంటర్ ప్రధమ సంవత్సరము చదువుటకు ఖమ్మంజిల్లాలో మధిర పట్టణమునందు ఒక అద్దె గృహములో చేరితిని. నేనున్న గృహములోని రెండు గదులలో కొందరు విద్యార్ధులుండిని. వారు నామకార్ధ క్రైస్తవులు. వారియొద్ద నాకు క్రొత్త నిబంధన గ్రంధము కనబడుచుండెను గాని, నేను దానిని ముట్టలేదు. వారు ఆ గ్రంధమును క్రమం తప్పక చదువుచుండుట నేనెన్నడు చూడలేదుగాని, ఎప్పుడో ఒకసారి ఒకరు ఐదు నిమిషములు చదివి ముగింతురు. వారు సినిమాలు, షికార్లు చేయుచు పోకిరులుగా నుండుట గమనించితిని. గనుక వారినిబట్టి నేనిట్లనుకుంటిని "వీరి క్రియలు ఇట్లున్నవి, వీరు ఆరాధించు దేవుడు ఏపాటివాడు?" అని యేసుక్రీస్తును నా మనస్సులో హీనపరచితిని. నా బాల్య దినముల నుండియే యేసుక్రీస్తును తక్కువవానిగా ఎంచితిని. గాని బహిరంగముగా ఆయనను దూషింపలేదు. సృష్టిలోని అదృశ్యశక్తిని చూడవలెనని 7 సం॥లు నిరీక్షించితిని. నేనెంత వెదికినను నేను ఆరాధించు దేవతలు నాతో మాట్లాడక, కనీసము కలలోనైన దర్శింపక పోవుటచే క్రమముగా నాలో కలిగిన మానసిక లోపములను బట్టి నా చదువులో వెనుకబడుటచే విరక్తి చెందినవాడనై, ఒక దినము మధ్యాహ్నము నా గదిలో నుండి దూరముగా ఏ ఒక్కరు కనిపించని ఏకాంత స్థలమునకు పోయి కూర్చుంటిని. నా జీవితములో అపజయమునుబట్టి దుఃఖపడి కేకలు వేయుచు బిగ్గరగా ఏడ్చుటకు మొదలిడితిని. ఆ దినమున ఎన్నో మాటలు పలికి అంగలార్చితిని. "అయ్యో! నా మానసిక స్థితిని ఎవరు బాగుచేయుదురు? ఏ దేవుడు నన్ను రక్షించును? నేనెందుకు బ్రతుకవలెను?" అని పిచ్చివానివలె గొంతు చించుకొని కేకలువేసి ఏడ్చితిని. ఇది జరిగిన కొన్ని దినములకు ఒక అద్భుతము జరిగినది. ప్రభువైన యేసుక్రీస్తు నాతో మాట్లాడెను. అదెట్లో వివరించెదను.

అది 1991వ సంవత్సరము, నవంబరు నెల. ఒక దినము ఉదయమున నా గదిలో ఒంటరిగా ఉన్నాను. ఆశ్చర్యకరముగా ఎవరో చెప్పిన రీతిగా నేను వెళ్ళి అదే గదిలో ఒక విద్యార్ధికి చెందిన పుస్తకములన్నిటిలో ఎక్కడో అడుగున పడి ఉన్న పాతదైన చిన్న పుస్తకమును తీసుకొన్నాను. అందులో యేసుక్రీస్తును గురించి వ్రాయబడి ఉన్నది. ఆ పుస్తకము అక్కడ ఉన్నదనిగాని, దానిలోని వ్రాతలు గాని ఇంతకు ముందెన్నడు నాకు తెలియదు. నేను కూర్చొని దానిని చదువుట ప్రారంభించితిని. పుస్తకములో మొదటి ప్రశ్న ఇలాగు వ్రాయబడియున్నది "మానవుడు దేవుని మహిమను ఎందుకు పొందలేక పోవుచున్నాడు?" అందుకు జవాబిట్లున్నది – " ఏ భేదమును లేదు అందరును పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు (రోమా 3:23). నేను ఈ వాక్యమును చదువగా, "నీవు పాపివి' అని ఒక మెల్లని స్వరము నాతో మాట్లాడుచుండెను. నా జీవితములో ఇంతకుముందెన్నడు నేను పాపినని ఒక్కసారైన తలంచలేదు. ఎందుకనగా వ్యభిచారము, దొంగతనము, మోసములు నేను చేయుటలేదు గనుక నేను మంచివాడినని తలంచుచుంటిని. కొన్ని నీతి కార్యములు

చేయుచు పవిత్రముగా జీవించుటకు ప్రయత్నించుచుంటిని గనుక నీతిమంతుడనని తలంచితిని. మొట్టమొదటిసారిగా నేను పాపినని గ్రహించితిని. ఎట్లనగా నేను నా తలంపులలో, మాటలలో, ప్రవర్తనలో ఎన్నోసార్లు తప్పిపోవుచుంటిని. దినదినము నాలో ఎన్నో దోషములు దొర్లుచుండెను. గనుక నేను పాపినని గుర్తించితిని. నా బాల్యమునుండి ఎన్నో అబద్ధములాడితిని, ఎన్నో బూతులు పలికితిని, ఇతరులను అనేకమార్లు దూషించితిని, అనేకులను ద్వేషించితిని. నా జీవితములో ఎన్ని నీచ తలంపులు తలంచితినో, ఎన్ని అసహ్యకార్యములు చేసితినో నాకు జ్ఞాపకము వచ్చుచుం డెను. ఇప్పుడు నన్నెవరో గమనించుచున్నట్లుండెను. నేను చేసిన పాపములను జ్ఞాపకము చేసుకొని సిగ్గుపడుచుంటిని. నామీద నాకు అసహ్యము కలుగుచుండెను. అప్పుడు నేని ట్లనుకుంటిని "ఇట్టి నా పాపముల నుండి విడుదల పొందుట ఎట్లు?" దేవుని మహిమను పొందుట ఎట్లు" పుస్తకమును మరల చదువనారంభించితిని. పుస్తకముద్వారా అనేక రీతులుగా ప్రభువు నాతో మాట్లాడెను గాని, ఇక్కడ రెండు విషయములను మీకు తెలుపుచున్నాను. మొదటిగా నేను పాపినని గ్రహించితిని, రెండవదిగా క్రీస్తు రక్తము నా పాపముల కొరకు చిందింపబడెనని తెలుసుకొంటిని. నేను పుస్తకమును చదివి ముగించుచుండగా, 'నీవు పాపివి' అని చెప్పిన స్వరము 'నేను నీ రక్షకుడను' అని మరలా పలికెను. యేసుక్రీస్తే నాతో మాట్లాడెనని గ్రహించి ఆయన నన్ను రక్షించునని విశ్వసించితిని. ప్రభువు నాతో మాట్లాడిన పిమ్మట, ఆ దినమే స్నేహితుని వద్దనున్న క్రొత్త నిబంధన గ్రంధమును అడిగి తీసుకొని, మొదటిసారిగా చదువనారం భించితిని.

1991వ సంవత్సరము, నవంబరు మాసములో యేసుక్రీస్తు మాట్లాడినపుడు, నేను 16 సంవత్సరముల వయస్సు కలిగియుంటిని. అదే దినమున యేసుక్రీస్తును నా సొంత రక్షకునిగాను, ప్రభువునుగాను అంగీకరించితిని. నా జీవితములో అది శుభదినమని చెప్ప గలను. ఎట్లనగా దేవుని చూడనాశించి 7 సం॥లు గ్రుడ్డివానివలె తడవులాడితిని. నా ఈ తడవులాటలో దినములు గడచిన కొలది అజ్ఞానినై జ్ఞాపకశక్తిని కోల్పోతిని. తెలివి తక్కువవాడినైతిని. బుద్ధిహీనముగా దేవుని వెదకితిని. మూర్ఖముగా విద్యను పాడుచేసుకొంటిని. గనుక మానసికంగా కృంగిపోయి యుంటిని. ఇట్టి స్థితిలో యేసుక్రీస్తు నన్ను దర్శించనియెడల నా మతిభ్రమించి, పిచ్చివాడినైయుండేవాడ్ని. యేసుక్రీస్తు నాతో మాట్లాడుదినము వరకు అనగా నా 16 సంవత్సరముల కాలములో క్రీస్తును గురించిన కరపత్రికనుగాని, పుస్తకమునుగాని నేనెన్నడైనను చదువ లేదు. బైబిల్‌ను ముట్టలేదు. దేవుని వెదకిన 7 సం॥ల కాలము లో ఒక్కదినమైనను యేసుక్రీస్తు నాతో మాట్లాడవలెనని గాని దర్శింపవలెననిగాని ప్రార్థించలేదు. ఎందుకనగా అప్పటివరకు క్రీస్తుపట్ల నాకు అసహ్య ముండెను. యేసుక్రీస్తు మాట్లాడినప్పుడు నాలో కలిగిన మార్పేదనగా, గొప్ప సంతోషము, సమాధానము నా హృదయములో అనుభవిం చితిని. నాకు తెలియకయే క్రీస్తు నామమును ప్రేమించు చుంటిని. రెండవ మార్పేదనగా నా మనస్సులోని పోరాట ములు, కలవరములు తొలగిపోయి నాకు నెమ్మది కలుగుచు న్నది. యేసుక్రీస్తు నా మానసిక వ్యాధిని బాగుచేయునని విశ్వసించాను. క్రొత్తనిబంధన గ్రంధము చదువుచున్నప్పుడు నా విశ్వాసము మరింత బలపడెను. కొన్ని దినములకు పరిశుద్ధ గ్రంథమును చదువ నారంభించితిని. దేవుడు తన వాక్యము ద్వారా నాతో మాట్లాడు చుండెను. ఏలయనగా అనుదినము నేనెలా నడువవలెనో, ఎలా మాట్లాడవలెనో, ఎలా ప్రవర్తింపవలెనో బైబిల్ నాకు తెలుపుచుండెను. గనుక నేనెంతో బలము పొందాను. బైబిల్ వాక్యములన్నియు జీవముగల దేవుని మాటలని నమ్మితిని. యేసుక్రీస్తు మాట్లాడిన దినమునుండి ఇప్పటివరకు యేసుక్రీస్తు పట్లగాని, బైబిల్ పట్లగాని నాకెట్టి సందేహమును లేదు.

నేను యేసుక్రీస్తును నా సొంత రక్షకునిగా అంగీకరించిన నాటినుండి ఇప్పటివరకు ఎన్నో శ్రమలు, దారిద్ర్యము, నష్టములు, నిందలు, అవమానములు, శోధనలు పరీక్షలు మరెన్నో ఎదుర్కొంటిని. అయినను ఇవేవి నన్ను ప్రభువు ప్రేమనుండి దూరపరచలేదు. ప్రభువు నన్ను ప్రేమించుచుండెను. ఏ గొప్ప వైద్యుడును బాగుచేయలేని

**...మిగతా 21వ పేజిలో**



# మదర్ తెరీసా

బ్రదర్ కె.సామ్రాట్

అదే సమయంలో జర్మనీలోని నాజీ పార్టీ అడాల్ఫ్ హిట్లర్ నాయకత్వంలో వెళ్ళానుకుంటున్నది. ఇటలీలో మరో హిట్లర్ అయిన ముస్సోలినీ నాయకత్వంలో సమాజ పతనానికి నాంది కానుంది. హిట్లర్‌తో ముస్సోలినీ చేతులు కలిపాడు. ఇలాంటి ప్రపంచ పరిస్థితులలో సిస్టర్ తెరీసా తనకు ప్రభువు అప్పగించిన పని చేసుకుంటూ వెళ్తున్నది. బెంగాలీ భాష నేర్చుకుంది. ఇప్పుడు ఆమెకు అయిదు భాషలు వచ్చును. ఆల్బేనియన్, సెర్బ్యోక్రోయేషియన్, లాటిన్, ఇంగ్లీషు మరియు బెంగాలి. 1935లో సిస్టర్ తెరీసాకు 25 సంవత్సరాల వయస్సు. ఆమె తన జీవితంలోని ప్రతి నిమిషం దేవుని సేవలోనే గడుపుతుంది. ప్రపంచంలోని ఏ పరిస్థితిలోను ఆమె చలించలేదు. ఎందుకంటే ఆమె విశ్వాసం కాలగతులు ప్రభువు చేతుల్లో వున్నాయని, ఆయన ప్రణాళికను ఏ మానవుడూ తిరిగగొట్టలేడని ఆమెకు తెలుసు. కనుకనే నిశ్చింతగా వుండేది. అలాగని ప్రపంచంలో జరిగినవన్నీ మెచ్చుకొనేది కాదు. అనేక విషయాలు అపవాది వలన జరుగుచున్నవని సిస్టర్ తెరీసా తెలుసుకుంది. చాలా వరకు సాతాను తంత్రాలు లోకంలో వున్నాయని తెలుసుకుంది. 1935లో ముస్సోలినీ ఇథియోపియా దేశాన్ని ఆక్రమించినప్పుడు ఆమె బాధపడింది. మరి ముఖ్యంగా కలకత్తాలోని నిరుపేదలు, అసహనంగా పడివున్న వృద్ధులు, దిక్కులేని వారి గురించి ఆమె హృదయంలో ఎంతో వేదన పడేది. దేవునికి ఆమె అభ్యర్ధన ఏమంటే ఈ నిరుపేద, నిస్సహాయ ప్రజలకు సేవచేసే భాగ్యాన్ని, వారి జీవితాల్లో వెలుగునిచ్చే శక్తిని ప్రసాదించమని. మదర్ తెరీసా గురించి తెలుసుకునేటప్పుడు ఆమె జీవించిన కాలము గుర్తుంచు కోవాలి. ఆమె 1910 ఆగష్టు26న పుట్టి 1929 జనవరి 6న కలకత్తా చేరింది. ఇండియాలో స్వాతంత్ర్య ఉద్యమం అపుడే ఉధృతమైంది. రెండవ ప్రపంచ యుద్ధము వలన వివిధ దేశాలలో చోటు చేసుకున్న సంఘటనలు ఆమె జీవితములో కొన్ని ఘట్టాలుగా ఉన్నాయి గనుక వాటిని కూడ మనము తెలుసుకుందాము. ప్రతివ్యక్తి జీవితము ఒక గొప్ప చరిత్ర. ప్రతివ్యక్తి పట్ల మన ప్రభువైన యేసుక్రీస్తుకు ఓ ప్రణాళిక వుంది. వారి వారి మనోచిత్తమును బట్టి వారి జీవితాలు మలచబడి ఆఖరుకు ప్రభువు ప్రణాళిక నెరవేరుతుంది. మనము ఆయన చేతిలో ఎటువంటి పాత్రగా వాడబడ్డామనేది మనకు తెలుస్తుంది కదా!

1937 మే 24న సిస్టర్ తెరీసా డార్జిలింగ్‌లో తన ఆఖరు వాగ్దానాలు చేసింది. పేదరికం, పరిశుద్ధత, విధేయత – ఈ మూడు వాగ్దానాలలో తన శరీరం, మనసు, ఆత్మ దేవునికే అర్పితమైనవి. అందరి ఎదుట దేవుని సమక్షంలో మనస్ఫూర్తిగా ఒప్పుకుంది. ఈనాటి నుండి సిస్టర్ తెరీసా 'మదర్ తెరీసా' అయ్యారు. ఆమె టీచరుగా పనిచేస్తున్న హైస్కూలుకు ప్రిన్సిపాల్‌గా నియమించబడినారు. కాని ఆమె హృదయం కదు నిరుపేదల సేవకై కొట్టుకుంటూనే వుంది. ప్రతిసారి రిట్రీటుకు వెళ్ళేటప్పుడు తన హృదయంలో బాధపడుతూ వుండేది. ఆమె ఇప్పుడు చేస్తున్న సేవ పేద పిల్లలకు చేస్తుందిగాని కడుబీదలైన పెద్దవారి సంగతేమిటి? అప్పుడప్పుడు కలకత్తాలోని మురికి వాడల గుండా వెళుతుంటే వీధులలో పేదవారు, నిర్భాగ్యులు కొల్లలుగా కన్పించేవారు. ఆమె వారి వద్దకు చేరలేకపోతుంది. అయితే తను వాగ్దానము చేసినపుడు లొరిటో సిస్టర్స్ రూల్సు ప్రకారం నాలుగు గోడల మధ్యనే వారి సేవా కార్యక్రమము కొనసాగించాలని, అది వారి విధేయతకు ముఖ్యమైనది. కాని పేదవారిని దర్శించేందుకు ఆదివారము అనుమతి పొందింది. అయినా తన గుండెల్లో బాధ. ఏమీ చేయలేకపోతున్నానని తలంచు కుంటూ వుండేది. అదే సమయంలో తన తల్లి దగ్గర్నుండి ఉత్తరం వచ్చింది. "నా ప్రియమైన కుమార్తెకు, నీవు ఇండియా దేశానికి వెళ్లింది పేదల సేవ కొరకని మర్చిపోవద్దు. నీవు చిన్నతనంలో నాతో వచ్చినప్పుడు

ఎంతోమంది గాయాల్ని మాన్పుట చూశావు. కొందరు ఏకాకిగా ఈ ప్రపంచంలో వున్నప్పుడు మనము ఆదుకున్నాము. వారి బాధ వారి కురుపులు గురించో, శరీరబాధలు గురించో కాదుగాని, ఒంటరినై వున్నానని, ఎవరూ తోడు లేరనే అభాగ్యస్థితిలోనే ఎక్కువగా బాధపడేవారు. వారి కుటుంబంలో వారికి ఆదరణ కొరతగా వున్నదని బాధపడేవారు. వారిని ఆదరించుటలో వారికి, మనకు ఎంతో తృప్తి కలిగేది". ఈ ఉత్తరం చదివి ఎంతో దూరంలో వున్న తల్లికి తన సంశయం అర్ధమైనట్లుందని అనుకుంది. వీటన్నిటికి మూలం ప్రేమ. పేదవారికి కావల్సింది ప్రేమ. వారికి చేసే సేవలో ప్రేమ నిరూపించబడుతుంది. ప్రేమ ప్రేమనే కోరుకుంటుంది. మదర్ తెరీసా తన జీవితములో క్రొత్త ఎత్తులకు ఎదుగుతుంటే-పేద వారికి దూరమవుతున్నానని హృదయంలో నొచ్చుకుంటుండేది. ఆ బాధకు పరిష్కారం ప్రభువైన యేసే. ఒకరోజు చూపిస్తాడనే నిరీక్షణలో కాలం గడుపుతూవుంది.

1939లో ఇటలీ ఆల్బేనియాను ఆక్రమించింది. మదర్ తెరీసా అన్న లాజర్ ఓడిపోయిన ఆల్బేనియా ఆర్మీ ఆఫీసర్. ఆయన ఇటలీ దేశస్థురాలిని పెండ్లి చేసుకున్నాడు. గనుక యుద్ధం తరువాత ఇటలీకి చేరుకోగలిగాడు. 1940లో జర్మనీ, ఇటలీ, జపాన్‌లు ఒక్కటైనాయి. డిసెంబరు 7, 1941 తేదీన జపాన్ వాళ్లు అమెరికా పెర్ల్‌హార్బర్‌పై బాంబుల వర్షం కురిపించారు. ఏప్రిల్ 6, 1942న జపాన్ మద్రాసుపై బాంబు వేసింది. మహాత్మాగాంధీ కావాలన్నా, వద్దన్నా ఇండియా రెండవ ప్రపంచయుద్ధంలో భాగమయ్యింది. బెంగాల్ ప్రావిన్స్‌లో వరి విస్తారంగా పండుతుంది. యుద్ధం మొదలైన దగ్గర్నుండి వేలకొలది పడవల్లో బియ్యాన్ని నగరాలకు తరలిస్తున్నారు. యుద్ధ సమయంలో ఆహార పదార్థాలు సమృద్ధిగా నిలువ చేసుకొనుటకు బ్రిటీషు వారు చర్యలు తీసుకున్నారు. ఈ చర్యల వలన 1943లో బెంగాల్ ప్రజలు ఆహార కొదువ ఏర్పడి కరువు కోరల్లో చిక్కుకొని ఆకలి బాధతో ఎంతోమంది చనిపోయారు. తల్లి రొమ్ములోని పాలు ఇంకిపోయి బిడ్డలు చనిపోయే పరిస్థితికి చేరుకున్నారు. ఈ విధంగా చనిపోయిన వారి సంఖ్య ఇరవై లక్షలంటే ఆశ్చర్యంగా వుందా? కాని దేవునికి తెలుసు ఎంతమంది ఖచ్చితంగా చనిపోయారో. భారత ప్రజలు చచ్చినా బ్రతికినా పట్టింపులేదన్న బ్రిటీషు ప్రభుత్వ వైఖరికి మదర్ తెరీసా బాధపడిందిగాని వారిని ఎదిరించే శక్తి ఆమెకు లేకపోయింది. రోమా సామ్రాజ్యంలోని పాప భూయిష్టమైన నాయకులను సెయింట్ పాల్ ఎదిరించాడు గదా అని జ్ఞాపకం చేసుకుంది. అదే సమయంలో కొందరు భారతీయులు జపాన్ సైన్యంతో చేతులు కలిపారు. వారి ఉద్దేశ్యమేమంటే, ఆసియా ఖండం ఆసియా వాసులకే అనే నినాదం. 1944లో జపాన్ ఇండియాను ఆక్రమించుకునే ప్రయత్నం చేసింది ఇంఫాల్ నగరాన్ని స్వాధీనం చేసుకుని ముందుకు సాగుతుంది. అప్పుడు మదర్ తెరీసా ఏమని పిలుపునిచ్చిందంటే వర్షాలు పడాలని అందరూ ప్రార్ధన చేయండి. ఈ మారణకాండ ఆగాలంటే వర్షాలు వస్తేనే వీలవుతుందని చెప్పింది. వారి ప్రార్ధనలు ఫలించి పెద్ద వర్షాలు రావడంతో జపాన్ సైన్యాన్ని వెనక్కు తరమగలిగారు. ఈ యుద్ధంలో పరిస్థితులకు బ్రిటీషు సైన్యం నెమ్మదిగా సిలోను గుండా వారి దేశానికి పోవడానికి ప్రారంభించింది. భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వడానికి బ్రిటీషువారు అంగీకరించారు. స్వతంత్ర భారతదేశం ఏ విధంగా వుండాలి, ఎన్ని రాష్ట్రాలుగా వుండాలి అనే విషయాలు మహాత్మాగాంధీ, ఎమ్.ఏ. జిన్నాతో చర్చలు మొదలుపెట్టారు. భారతదేశం ఒకేదేశంగా వుండాలని గాంధీగారు ప్రతిపాదించారు. అందుకు జిన్నా వ్యతిరేకించారు. 1945 జూలైలో బ్రిటన్ ఎన్నికల్లో విన్‌స్టన్ చర్చిల్ ఓడిపోయారు. ఆయన ఓడిపోవడం ఇండియా స్వాతంత్ర్యానికి వున్న పెద్ద అవరోధం తొలగిపోయింది. క్లైమెంట్ అట్లీ బ్రిటన్ ప్రధానమంత్రి అయ్యారు. 1945 సెప్టెంబరులో ఇండియా స్వాతంత్ర్యాన్ని ఒప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అయితే హిందూ, ముస్లీం మతాల మధ్య చిచ్చురేగింది. అగ్ని దావాలనంలాగా కలకత్తా అంతా పాకి పోయింది. వీధుల్లో రక్తం మడుగులై పారింది. మహాత్మాగాంధీ శాంతి నెలకొల్పాలని ప్రయత్నించినా ఏ మాత్రం వినేట్లు లేరు. నగరమంతా బ్రిటీషు సైనికులతో నిండిపోయింది. నిత్యావసర ఆహార సరుకుల సరఫరా నిలిచిపోయింది. 300 మంది పిల్లలకు భోజనం ఎలా పెట్టాలి అని మదర్ తెరీసా ప్రార్ధన చేయటం మొదలు పెట్టింది. ఆమెకు జవాబు దొరికినట్లుగా వెంటనే లేచి వీధుల్లోకి వెళ్లింది. ఎందరో వారిస్తున్నా వినకుండా సైనికులు వెళుతున్న వాహనాలకు అడ్డంగా నిలబడి తన పిల్లలు 300 మంది ఆకలితో మరణిస్తారని వారికి చెప్పింది. ఓ సైనికాధికారి ఆమెకు వెంటనే కొన్ని ట్రక్కుల బియ్యాన్ని, పప్పు ధాన్యాల్ని లోరిటో హాస్టల్‌కు పంపాడు. మదర్ తెరీసా వెంటనే దేవునికి కృతజ్ఞతలు చెల్లించింది.

**(సశేషం)**

# బైబిలు కథలు - రూతు

న్యాయాధిపతులు ఇశ్రాయేలీయుల్ని ఏలుతున్న కాలంలో యూదా దేశములో బేత్లెహేము అనే ఊరిలో ఎలీమెలెకు అనే అతను తన భార్య నయోమి, మరియు తన ఇద్దరు కొడుకులైన మహ్లోను, కిల్యోనులతో కలిసి నివసిస్తుం దేవాడు. అయితే ఎలీమెలెకు తన కుటుంబాన్ని తీసుకొని మోయాబు దేశానికి వెళ్ళి అక్కడ కాపురమున్నాడు. మోయాబు దేశీయులు దేవున్ని ఎరగని ప్రజలు. ఎలీమెలెకు దేవుని ఎరిగిన ప్రజల మధ్యనుండి వచ్చి దేవున్ని ఎరగని ప్రజల మధ్య కాపురమున్నాడు. కొంత కాలానికి ఎలీమెలెకు చనిపోయాడు. నయోమి తన ఇద్దరి కొడుకులతో ఆ దేశములోనే ఉండసాగింది. ఆమె ఇద్దరు కుమారులు మోయాబు స్త్రీలను పెండ్లి చేసుకున్నారు. మహ్లోను భార్య పేరు రూతు, కిల్యోను భార్య పేరు ఓర్పా. దాదాపు పది సంవత్సరాలకి నయోమి ఇద్దరు కొడుకులు చనిపోయారు. భర్త, ఇద్దరు కొడుకులను పోగొట్టు కొనిన నయోమి తన సొంత దేశానికి వెళ్ళడానికి నిశ్చయించుకుంది. విధవరాండ్రైన తన ఇద్దరు కోడళ్ళను వారి వారి తలిదండ్రుల ఇంటికి వెళ్ళమని చెప్పి తను బేత్లెహేముకి బయల్దేరింది. అయితే కోడళ్ళు తన అత్తను విడిచి వెళ్ళడానికి ఇష్టపడకపోవడంతో నయోమి వారితో నేను ఒంటరి దాన్ని మరియు ముసలిదాన్ని నేను మిమ్మల్ని ఏ విధంగా కూడ ఆదుకోలేను కాబట్టి మీరు మీ పుట్టింటికి వెళ్ళండి అన్నది. అప్పుడు ఓర్పా పెద్దగా ఏడ్చి తన అత్తను ముద్దుపెట్టుకుని ఆమెను విడిచిపెట్టి వెళ్ళి పోయింది అయితే రూతు మాత్రం తన అత్తను విడిచిపెట్టక ఆమెతో బేత్లెహేము వెళ్ళడానికి నిర్ణయించుకుంది. అప్పుడు నయోమి నీ తోడికోడలు తన ప్రజల దగ్గరికి వెళ్ళింది కదా నువ్వు కూడ నీ బంధువుల దగ్గరకి, నీ దేవుణ్ణి ఎరిగిన వారి దగ్గరకు వెళ్ళు అన్నది. అందుకు రూతు నీ జనులే నా జనులు, నీ దేవుడే నా దేవుడు అన్నది. రూతు మన:స్ఫూర్తిగా తనతో రావడానికి నిశ్చయించుకన్నది అని గ్రహించిన నయోమి రూతును తనతో బేత్లెహేము తీసుకెళ్ళ డానికి ఒప్పుకుంది. ఇద్దరు నడుచుకుంటూ బేత్లెహేము వైపు తమ ప్రయాణాన్ని ప్రారంభించారు. దారిలో నయోమి తన దేవుని గూర్చి, ఆయన తన ప్రజలను ఐగుప్తు దాస్యం నుండి విడిపించడం, ఎఱ్ఱసముద్రం పాయలుగా చీల్చడం, మోషే ధర్మశాస్త్రము గురించిన అనేక సంగతులు మాట్లాడుకుంటూ బేత్లెహేము చేరుకున్నారు. వారు బేత్లెహేము చేరుకున్న సమయం యవలకోత మొదలయ్యే సమయం. నయోమిని చూసి బేత్లె హేము ప్రజలు ఆమెను పలకరించగా నయోమి చాలా దు:ఖముతో నన్ను నయోమి అనవద్దు, నయోమి అంటే మధురం అని అర్థం కానీ నేను ఎవ్వరు లేని ఒంటరిదాన్ని, భర్తను, ఇద్దరు కొడుకుల్ని పోగొట్టుకొని రిక్తురాలిగా వచ్చాను కాబట్టి నన్ను మారా అని పిలవండి అన్నది. అది యవలకోత కాలము కాబట్టి రూతు తన అత్తతో చెప్పి పరిగె ఏరుకోడానికి వెళ్ళింది. యవలు అంటే బార్లీ. అది కోత కాలము కాబట్టి రూతు ఒక పొలములోకి వెళ్ళి పంట కోస్తున్న వారి వెనుక నడుస్తూ క్రింద పడిపోయే పంటను ఏరుకుంటుంది. క్రింద పడిపోయే పంటను పరిగె అంటాము. అలా రూతు పరిగె ఏరు కుంటున్న పొలము బోయజు అనే అతనిది. బోయజు నయోమి భర్తకు బంధువు, ధర్మశాస్త్రము బాగా తెలిసినవాడు. ఎవరికైనా సరే మేలు చేయడంలో ముందుం దేవాడు. పరిగె ఏరుకుంటున్న రూతుని చూసిన బోయజు తన పనివానిన పిలిచి పరిగె ఏరుకుంటున్న ఆమె ఎవరు అని అడిగాడు. దానికి అతడు ఆమె పేరు రూతు, ఆమె మోయాబు దేశం నుండి తన అత్త కోసం వచ్చిన సంగతి



అంతా బోయజుకి చెప్పాడు. అంతేకాక రూతు వచ్చినప్పటి నుండి పరిగె ఏరుకుంటూనే ఉంది కొంచెంసేపు మాత్రమే విశ్రాంతి తీసుకుంది అని చెప్పాడు. అప్పుడు బోయజు రూతుతో ఏ పొలములోకి వెళ్ళకుండా నా పొలంలోనే పరిగె ఏరుకో, ఇక్కడ పనివారు నిన్ను ఏ మాత్రం ఇబ్బంది పెట్టకూడదని నేను ఆజ్ఞాపించాను. నా పనివారు చేదిన నీళ్ళు త్రాగుతూ నా పొలంలోనే ఉండు అన్నాడు. అప్పుడు రూతు నా మీద ఇంత దయ చూపించడానికి కారణం ఏంటి అని అడిగింది. నీవు నీ అత్త కోసం నీ దేశాన్ని నీ వాళ్ళని విడిచిపెట్టి వచ్చావని నాకు తెలిసింది, నీవు చేసిన దానికి దేవుడు నీకు ప్రతిఫలం ఇస్తాడు అన్నాడు. మధ్యాహ్నం భోజన సమయంలో బోయజు రూతును పిలవగా ఆమె వచ్చి పనివారితో కూర్చోగా బోయజు ఆమెకు కొన్ని పేలాలు ఇవ్వగా రూతు వాటిలో కొన్ని తిని కొన్ని దాచుకుంది. సాయంత్రం వరకు ఏరుకున్న పరిగెను దుళ్ళగొట్టగా మొత్తం తూమెడు యవలు అయ్యాయి. అవి తీసుకొని ఇంటికి వచ్చి తన అత్తకి చూపించినపుడు ఆమె ఎవరి పొలంలో పరిగె ఏరుకున్నావు? అని అడిగింది. అందుకు రూతు బోయజు పొలంలో అని చెప్పి, బోయజు తనతో దయగా మాట్లాడిన విషయం అంతా చెప్పి తాను తన అత్త కోసం దాచి ఉంచిన పేలాలు ఆమెకు ఇచ్చింది. అప్పుడు నయోమి బ్రతికిన వారికి, చచ్చిన వారికి మేలు చేసేవాడు బోయజు, అంతేకాదు అతను మనకి బంధువు మన కష్టాలు తీర్చగల వ్యక్తి కూడా. నీ భర్త అయిన మహ్లోను చనిపోయాడు కాబట్టి మోషే ధర్మశాస్త్రం ప్రకారం బంధు ధర్మము జరిగించి అతడు నిన్ను పెళ్ళి చేసుకొవచ్చు కాబట్టి నేను చెప్పినట్లు చెయ్యి అంది. యవలకోత కాలం ముగిసేంత వరకు రూతు వేరొక పొలంలోకి వెళ్ళక బోయజు పొలంలోనే పరిగె ఏరుకుంటూ ఉండింది. అయితే కోత కాలం చివరికి రాగా నయోమి రూతుతో ఈ రోజు బోయజు కళ్ళెములోని ధాన్యాన్ని తూర్పార పట్టించబోతున్నాడు, నువ్వు తలకి నూనె రాసుకుని అతను కళ్ళెములోనికి వెళ్ళి భోజనం చేసేదాక అతనికి కనబడక అతను పడుకున్నాక వెళ్ళి అతని కాలి మీద దుప్పటి తీసి కాళ్ళ దగ్గర పడుకో, ఆ తరువాత ఏం చేయాలో అతను చెప్తాడు అంది. రూతు నయోమి చెప్పిన ప్రకారం తలకి నూనె రాసుకుని బోయజు భోజనం చేసే దాకా వేచి ఉండి అతను కళ్ళెంలోకి వెళ్ళి పడుకున్నాక వెళ్ళి అతని కాలి మీద దుప్పటి తీసి అతని కాళ్ళ దగ్గర పడుకుంది. మధ్యరాత్రిలో బోయజు ఉలిక్కిపడి లేచి తన కాళ్ళ దగ్గర ఎవరో ఉన్నారని గ్రహించి ఎవరు? అని అడిగాడు. అందుకు రూతు నీ దాసురాలైన రూతుని అని చెప్పింది. అందుకు బోయజు నీవు యోగ్యురాలవని నాకు తెలుసు. నీ ప్రవర్తన మంచిది అని తెలుసు కానీ మీకు నాకంటే సమీప బంధువు ఒకడు ఉన్నాడు. ఒకవేళ అతను బంధు ధర్మము జరిగించకపోతే నేనే జరిగిస్తాను అని చెప్పి రాత్రి గడిచేదాక పండుకొనమని చెప్పాడు. పూర్తిగా తెల్లవారక ముందే మసక చీకటిగా ఉన్నప్పుడే లేచి రూతుతో దుప్పటి పట్టమని చెప్పి అందులో ఆరు కొలల యవలు పోసి ఆమె భుజము మీద పెట్టి పంపించాడు. రూతు ఇంటికి వచ్చాక వెళ్ళిన పని ఎలా జరిగింది అని అడిగింది. బోయజు తనతో చెప్పినదంతా రూతు తన అత్తతో చెప్పింది. ఆ మరనాడు బోయజు ఆ ఊరి ద్వారము దగ్గర కూర్చుని ఉన్నప్పుడు నయోమికి తన కంటే సమీప బంధువైన వాడు అటుగా వెళ్ళడం చూసి అతనిని పిలిచి , ఆ ఊరి పెద్దలని పిలపించి ఎలీమెలెకు ఆస్తిని విడిపించుటకు నీకు ఇష్టమైతే విడిపించు లేకుంటే ఆ విషయం నాతో చెప్పు నీ తరువాత బంధు ధర్మము జరిపించవలసింది నేనే అని ఆ ఊరి పెద్దలముందు అడిగాడు. అయితే ఆ సమీప బంధువు ముందు ఇష్టమే అని చెప్పాడు అయితే ఆ ఆస్తి రూతు అను మోయాబు దేశస్తురాలు నుంచి సంపాదించుకోవాలి అని తెలిసినపుడు బంధు ధర్మము జరిగించుట ఇష్టము లేదని చెప్పి ఆ ధర్మము నీవే జరిపించుము అని బోయజుతో చెప్పి దానికి గుర్తుగా మోషే ధర్మశాస్త్రం ప్రకారం తన చెప్పును తీసి బోయజుకిచ్చెను. అప్పుడు బోయజు అందరి ముందు ఎలీమెలెకు ఆస్తిని మహ్లోను భార్య అయిన రూతు నుండి సంపాదించుకొని ఆమెను పెళ్ళి చేసుకుంటున్నాను దానికి మీరే సాక్షులు అని చెప్పెను. అప్పుడు ఆ పెద్దలు కూడ దానికి సాక్షులుగా ఉన్నామని చెప్పి రూతును దీవించారు. తరువాత రూతు బోయజులకు కొడుకు పుట్టాడు. అతని పేరు ఓబేదు. నయోమి ఓబేదుకు దాదిగా ఉండి అతన్ని పెంచింది. ఈ ఓబేదు మనవడే దావీదు మహారాజు.

చూశారా పిల్లలూ రూతు అన్యురాలైనప్పటికి నిజ దేవుడిని ఆరాధించడం ద్వారా ఆశీర్వదించబడింది. ఆమె జీవిత చరిత్ర బైబిల్‌లో భాగమైంది. మనం కూడ నిజదేవుడైన యేసయ్యను ఆరాధించి ఆశీర్వాదాలు పొందుదాం!

**16వ పేజీ తరువాయి....**

నా మానసికవ్యాధిని యేసుక్రీస్తు బాగుచేసెను. ప్రతి విషయములో బలహీనుడనై అస్థిరుడనైన నన్ను స్థిరపరచెను. అయోగ్యుడనైన నన్ను తన సాక్షిగా ఉండుటకు పిలిచెను. సంఘసహవాసమును కలిగియుండి పరిచర్య చేయగోరితిని గాని పరిపూర్ణముగా ప్రభువు సేవ చేయుట నాకిష్టము లేకుండెను. నా ప్రారంభ దినములలో సేవకుడ నౌదునని ఎన్నడైనను తలంచలేదు. దేవుడు తన పని చేయుమని అనేక రీతులుగా నాతో మాట్లాడి నన్ను గద్దించెను. నేను చేయుచున్న ఏ పనినైనను, వ్యాపారము నైనను వర్ధిల్లనియ్యలేదు. అంతేగాక బహుగా నష్టపోతిని. నాకు నెమ్మది లేకుండెను. 1998వ సంవత్సరములో నా పట్ల దేవుని చిత్తము కొరకు ప్రార్థించితిని. లూకా 14:18 చదవమని ఒక స్వరము స్పష్టముగా నాతో మాట్లాడెను. ప్రభువు చిత్తప్రకారముగా నా స్వగ్రామమైన నిధానపురంలో 1999వ సం॥రం, ఏప్రిల్ 22 నుండి సువార్త ప్రకటించుటకు ప్రారంభించితిని. కొందరు రక్షింపబడిరి. సంఘ పరిచర్య జరుగుచున్నది. నా కుటుంబమును గురించి ప్రార్థించండి. నా భార్య తిరిగి జన్మించెను. నా తండ్రి నన్ను పరిచర్యను అడ్డగించడు కాని రక్షణ పొందలేదు. నా తల్లి యేసుక్రీస్తును తన సొంత రక్షకునిగా అంగీకరించెను. నా బంధువులలో కొందరంగీకరించిరి. నేను పరిచర్య చేయుచుండగా సంఘ సహవాసులు బహు కొద్దిమందియుండి, వారు పేదవారైయుండగను దేవుడు నా కుటుంబమును అద్భుతరీతిగా పోషించుచుండెను. నా కొదువలు, అవసరతలు సమయానుకూలముగా ప్రభువే తీర్చుచుండెను. దేవుడు నాకు సహాయము చేయకుండ నన్నెన్నడు సిగ్గుపడనియ్యలేదు.

యేసుక్రీస్తును నీ రక్షకునిగాను ప్రభువునుగాను ఉండనిమ్ము. ఆయన నీ హృదయములో నివశింపనిమ్ము. నీ స్నేహితునిగా ఉండి నీకు సహాయము చేయనిమ్ము. దేవుడు నిన్ను ఆశీర్వదించునుగాక!

**10వ పేజీ తరువాయి....**

లోకరక్షకునిగా స్త్రీ గర్భాన ఉదయించి వేదనతో పిల్లలను కందువు అనే శాపాన్ని వరంగా మార్చిన గొప్ప ప్రభువు. మహిమ, ఘనత, ప్రభావములు, ప్రభువునకే చెల్లును గాక! అయితే స్త్రీలు పిల్లలను కని, వారిని దేవునియందు భయభక్తులలో పెంచగలిగినపుడే అది వరం అవుతుంది. లేకపోతే అది శాపంగానే ఉండిపోతుంది. ప్రతి స్త్రీ ఇది మర్చిపోకూడదు. స్త్రీ పిల్లలను కంటేనే తల్లికాదు. మాతృత్వం అనేది ప్రతి స్త్రీకి జన్మహక్కు. ఇంట్లో తల్లిలేనపుడు చిన్న బాలిక ఉన్నాకూడా ఇల్లంతా చక్కబెట్టగలుగుతుంది, వండుతుంది, వడ్డిస్తుంది. ఇంట్లో చంటి పిల్లలుంటే కూడా తినిపించి, ఆడించి, లాలించి జోకొడుతుంది, స్త్రీకి సహజమైనది తల్లి గుణం. అది దేవుడిచ్చిన వరం. మదర్ తెరిస్సా బిడ్డలను కనిన తల్లికాదు. అయినా ఆమె లక్షలమంది బిడ్డలను చేరదీసి, సేదదీర్చి, ఆదరించి, ఆదుకొంది. అందుకే ప్రతి స్త్రీ తన బిడ్డలను మాత్రమేగాక ఇరుగుపొరుగువారిని కూడా సరియైన మార్గంలో నడిపించే బాధ్యతవహించి నడిపించి ప్రార్థించాలి. అప్పుడే సంఘంలోనూ, సమాజంలోనూ, దేశంలోనూ, ప్రపంచములోను శాంతి, సమాధానాలు నెలకొనివుంటాయి. ఈనాటి బాలలే కదా రేపటి పౌరులు! ఈనాటి చిన్నలే రేపటి సంఘపెద్దలు! వారిని సంఘ సేవకులుగా, సంఘకాపరులుగా, సంఘనాయకులుగా తీర్చిదిద్ది మన సంఘాన్ని మనమే చక్కబెట్టుకోవడం చాల ముఖ్యమైన అవసరం. బైబిల్‌లో చాలామంది స్త్రీలను గూర్చి వ్రాయ బడింది. కొందరు తమబిడ్డలద్వారా దేవుని మహిమపరచారు, కొందరు దేవుని దుఃఖపరిచారు. అందుకే బైబిల్‌లోని స్త్రీల గూర్చి పఠించి, ధ్యానించి మన జీవితాలను చక్కదిద్దుకొని శాపాలను వరాలుగా మార్చుకోవడం అవసరమైయుంది. ప్రతి స్త్రీ తనశాపాన్ని వరంగా మర్చుకొని తన బిడ్డలను చక్కదిద్దు కొనగలిగిన నాడు మన సంఘాలు సజీవంగా, బలిష్టంగా ఉండి అనేకులను దేవునియొద్దకు నడిపించే సంఘాలుగా ఉండగలవు. పరిశుద్ధాత్మ దేవుడు మనలనందరిని సరియైన మార్గంలో నడిపించును గాక!


ఇంటర్నెట్‌లో 'పరిశుద్ధత' మాసపత్రిక కొరకు ఈ క్రింది వెబ్‌సైట్ సందర్శించండి

Read Our Internet Edition @

**www.holinessmagazine.com**

## గమనిక

GNM మరియు B.Sc. Nursingలలో ఖాళీలు కలవు. మీ పిల్లలను చేర్చాలనుకొనే వారు వెంటనే ఈ క్రింది నంబర్లకు ఫోన్ చేసి మీ సీటు రిజర్వ్ చేసుకోండి

**9676340371, 9704255416**

### చందాదారులకు
### జన్మదిన ప్రకటనలు ఉచితం

మీ లేదా మీ కుటుంబ సభ్యుల యొక్క 5వ తేదీ తర్వాత తేదీలలోని సందర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే ఫుల్ ఫోటోని Whatsapp ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.

## -: పాఠకులకు గమనిక :-

ఫేస్‌బుక్, ఆన్‌లైన్ తెలుగుబైబిల్ వెబ్ సైట్, బైబిల్ క్విజ్ ద్వారా ఒక సంవత్సరం పాటు ఉచితంగా పత్రిక పొందుతున్న పాఠకులకు సంవత్సరం ముగిసిన వెంటనే వారికి పత్రిక నిలిపివేయడం జరుగుతుంది. కాబట్టి ముందుగానే సంవత్సర చందా రూ.200/- కట్టి రెన్యువల్ చేసుకోవడం ద్వారా 2 సంవత్సరాలు పత్రిక పంపబడుతుంది. పాఠకులు సహృదయంతో అర్థం చేసుకొని వెంటనే సంవత్సర చందా పంపగలరు. -ఎడిటర్



# హన్నాకృప క్రిస్టియన్ బుక్ సెంటర్

రైల్వేస్టేషన్ రోడ్, క్లాపేట, 6వ లైను, ఒంగోలు-523001, ఫోన్: 9440217726

మా వద్ద అన్నిరకముల బైబిల్స్, సండేస్కూల్ మెటీరియల్ మొదలగునవి లభించును
మీకు కావలసిన బైబిల్స్, సండేస్కూల్ మెటీరియల్
ఈ క్రింది వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చును

**www.onlinetelugubible.net**

# చందాదారుల వివరాలు

| | | |
|---|---|---|
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. | 2,000 |
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. | 1,200 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. | 1,000 |
| శ్రీమతి ఆర్. జయమ్మలాబాను, గుంతకల్ | రూ. | 1,000 |
| శ్రీమతి సి.హెచ్.సుభాషిణి, గుడివాడ, కృష్ణాజిల్లా | రూ. | 1000 |
| శ్రీ కె. ఐజక్ ఒంగోలు, ప్రకాశం జిల్లా | రూ. | 1000 |
| పేరు తెలీదు (21-2-18 తేది) బ్యాంక్ అకౌంట్ | రూ. | 1000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. | 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. | 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. | 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. | 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. | 500 |
| శ్రీ వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. | 500 |
| శ్రీమతి కె.లూధియ, గోగులమూడి, గుంటూరుజిల్లా | రూ. | 500 |
| శ్రీ యం. నిర్మల్‌కుమార్, అనంతపురం | రూ. | 500 |
| శ్రీ ఎ. శ్రీనివాసరెడ్డి, హైదరాబాద్ | రూ. | 500 |
| కుమారి యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం | రూ. | 500 |
| శ్రీ ఏ. పరిశుద్ధ రాజు, నరసాపురం | రూ. | 500 |
| పాస్టర్.టి.రమేష్ అబ్రాహాము, పెన్నాడ, ప.గోజిల్లా | రూ. | 500 |
| శ్రీ పి. ఇమ్మానియేలు, విజయవాడ | రూ. | 500 |
| పేరు తెలీదు (తేది12-10-17) బ్యాంక్ అకౌంట్ | రూ. | 400 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. | 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. | 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. | 300 |
| శ్రీ టి. నాగరాజు, చీమకుర్తి, ప్రకాశంజిల్లా | రూ. | 300 |
| శ్రీ ఐ. అనిల్‌కుమార్, కాకినాడ, తూ.గో.జిల్లా | రూ. | 300 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం | రూ. | 300 |
| శ్రీమతి యం. పుల్లమ్మ, కడప | రూ. | 300 |
| శ్రీ బాలాజీరావు సింథియా, వైజాగ్ | రూ. | 300 |
| కుమారి షెఫేలా, దొనకొండ, ప్రకాశం జిల్లా | రూ. | 300 |
| శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. | 250 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. | 200 |
| శ్రీ టి. చిన్నా, మల్కీపురం, తూ.గో.జిల్లా | రూ. | 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. | 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా | రూ. | 200 |
| పాస్టర్ పి. కొర్నేలి, మామిళ్ళపల్లి, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీమతి జి. లీలారాణి, ఒంగోలు, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీ బి. నాగభూషణం, వెంకటగిరి, నెల్లూరుజిల్లా | రూ. | 200 |
| శ్రీ పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| కుమారి కె. లక్ష్మిప్రియ, ఒంగోలు | రూ. | 200 |
| శ్రీ కె. దుర్గాప్రసాద్, రాజమండ్రి | రూ. | 200 |
| శ్రీ పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాద్ | రూ. | 200 |
| శ్రీ వై. జోసఫ్, భీమవరం, ప.గో.జిల్లా | రూ. | 200 |
| శ్రీమతి టి.నిర్మలశాంసన్, వెలిగండ్ల, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీమతి కె. ప్రేమారూత్, గుంటూరు | రూ. | 200 |
| శ్రీ కె. జెకర్యా, నర్సీపట్నం, విశాఖపట్నజిల్లా | రూ. | 200 |
| శ్రీమతి యం. అరుణకుమారి, విశాఖపట్నం | రూ. | 200 |
| శ్రీ కె. యెషయా, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీమతి టి. సుమలత, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీమతి ఎన్. సరోజిని, నెల్లూరు | రూ. | 200 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. | 200 |
| శ్రీమతి సి.హెచ్. పుష్పారాణి, కాకినాడ | రూ. | 200 |
| శ్రీ కె. లాజరస్, కొయ్యలగూడెం, ప.గో.జిల్లా | రూ. | 200 |
| శ్రీ యం.శ్రీకర్‌కుమార్, జజ్జూరు, కృష్ణాజిల్లా | రూ. | 200 |
| శ్రీ ఆర్. శ్రీనివాస్, రావులపాలె, తూ.గో.జిల్లా | రూ. | 200 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. | 200 |
| శ్రీ యం. ఐజక్, దాసన్నపేట, విజయనగరం | రూ. | 200 |
| శ్రీమతి కె. హేమాబాబ్జి, భీమవరం | రూ. | 200 |
| శ్రీమతి జె.డి. సుహాసిని ,రాజమండ్రి,తూ.గో జిల్లా | రూ. | 200 |
| శ్రీ సి.హెచ్.రామక్రిష్ణ, ఏలూరు, ప.గో జిల్లా | రూ. | 200 |
| శ్రీ కె.రవికుమార్, హైదరాబాదు | రూ. | 200 |
| శ్రీ కె.వి.వి.రమణ, గండేపల్లి, తూ.గో జిల్లా | రూ. | 200 |
| శ్రీ యం. అబ్రాహాము, తాడేపల్లి, గుంటూరు | రూ. | 200 |
| పేరు తెలీదు (తేది.7-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. | 200 |
| పేరు తెలీదు (తేది.15-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. | 200 |
| శ్రీ టి. మరియబాబు, గొట్టిపాడు, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. | 200 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| యు. మేరి సలోమి, సిరివెళ్ళ, కర్నూలు జిల్లా | రూ. | 200 |
| శ్రీ కె. సందీప్‌తేజ, సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా | రూ. | 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. | 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. | 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. | 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. | 150 |
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. | 150 |
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జడ్చర్ల | రూ. | 150 |
| పాస్టర్ టి. విజయపాల్, నరసరావుపేట | రూ. | 150 |
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. | 150 |
| పాస్టర్ టి. ఆదాము, శంకవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. | 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. | 150 |

| | | |
|---|---|---|
| శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా | రూ. | 150 |
| శ్రీమతి పి. విజయలక్ష్మి, ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా | రూ. | 150 |
| శ్రీ టి. సునీల్‌కుమార్, కోవెరపాలెం, నెల్లూరుజిల్లా | రూ. | 150 |
| శ్రీమతి వై. కెజియాసత్యసారధి, హైదరాబాద్ | రూ. | 150 |
| వి. మేరినిర్మల, మెట్రోపాలిటన్ మిషన్, విజయవాడ | రూ. | 150 |
| శ్రీ టి. మధుసూధన్, గుంటూరు | రూ. | 150 |
| పాస్టర్ బి. జకర్యా, రావిపాడు, ప్రకాశం జిల్లా | రూ. | 100 |
| **జూన్ నెలలో చందాకట్టిన వారు** | | |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. | 200 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| యు. మేరి సలోమి, సిరివెళ్ళ, కర్నూలు జిల్లా | రూ. | 200 |
| కె. సందీప్‌తేజ, సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా | రూ. | 200 |

**మనియార్డరు ద్వారా, నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసిన వారు తప్పని సరిగా మాకు ఫోన్ చేసి తెలియజేయాలి. లేనిచో వారి పేరు చందాదారుల లిస్టులో ఉండదు. చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము**

**బైబిల్ క్విజ్-41 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :**

1) **శ్రీమతి కె.సుభద్ర,** కస్తూరిభాపేట, విజయవాడ, కృష్ణా జిల్లా
2) **శ్రీ పి. చిన్నారావు,** విజయవాడ
3) **శ్రీమతి జి.రోజమ్మ,** వేటపాలెం, ప్రకాశం జిల్లా
4) **శ్రీ కె. లోకేష్,** భద్రాద్రి,కొత్తగూడెం
5) **పాస్టర్ జె.జయరాములు,** కాకినాడ, తూ.గో.జిల్లా
6) **హోసన్నా,** కడప

లక్కిడిప్ ద్వారా **"గోత్రకర్త"** అను పుస్తకమును బహుమతిగా పొందిన వారు :

**కె. లోకేష్,** భద్రాద్రి కొత్తగూడెంజిల్లా

**జూన్ నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**

జవాబు : జెరెషు (ఎస్తేరు 5:10)


1) శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ, కృష్ణాజిల్లా
5) శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా
6) శ్రీపాస్టర్ జె.జయరాములు, కాకినాడ, తూ.గో.జిల్లా

లక్కిడిప్ ద్వారా **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అను పాటల పుస్తకమును బహుమతిగా పొందిన వారు :

## ఈ నెల ప్రశ్న - జులై-2018

**పాతాళము ఎవరిని పట్టుకొనును?** (యోబు)

(రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేది **లోపు ఈనెల ప్రశ్న (మే) జవాబు:** అని టైపు చేసి మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో **SMS** ద్వారా 9440217726 నంబరుకి పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ.125/- లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'.** అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**మీరు ఒక గొప్ప సాక్ష్యము కలిగి ఉండ వచ్చు. మీ సాక్ష్యము ద్వారా కొంతమంది మారవచ్చును లేదా విశ్వాసములో బలపడవచ్చు. అటువంటి గొప్ప సాక్ష్యములు మాకు పంపించండి. మేము వాటిని ప్రచురిస్తాము.**

## ప్రకటన

**క్రైస్తవ కథలు, వ్యాసాలు, రచనలు, కవితలు, పాటలు మొదలగునవి మా ప్రియ పాఠకుల నుండి కోరడమైనది. ఆసక్తి గలవారు తమ తమ భావాలను మా పత్రిక ద్వారా పాఠకులకు అందించవచ్చు. ఉత్తమ కథకు నగదు బహుమానం వుంటుంది. క్రైస్తవకథ ఏదైనా 2 పేజీలకు మించకూడదు.**



# అక్షరయజ్ఞం

## బైబిల్ క్విజ్ - 42

యెషయా 51 నుండి 66 వరకు, యిర్మీయా 1 నుండి 4 వరకు



శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. ఏది పొగ వలె అంతర్ధానమగును? (యెషయా 51అ)
2. యెహోవా దేనిని మరల రప్పించును? (52అ)
3. "మరణము నొందునట్లు అతడు తన ప్రాణమును ధారపోసెను". రిఫెరన్స్ ఏమిటి? (53అ)
4. "నా కృప నిన్ను విడచిపోదు" రిఫెరన్స్ ఏమిటి? (54అ)
5. ఎవరు తమ తలంపులను మానవలెను? (55అ)
6. ఏవి తిండికి ఆతురపడును? (56అ)
7. ఎవరికి నెమ్మది ఉండదని దేవుడు సెలవిచ్చుచున్నాడు?(57అ)
8. ---నిన్ను నిత్యము నడిపించును.పూరించుము (58అ)
9. సంతవీధులలో పడి ఉన్నది ఏమిటి? (59అ)
10. ఎవరు బలమైన జనమగుదురు? (60అ)
11. --- చేయుట యెహోవానగు నాకిష్టము? (61అ)
12. నీ దేవుడు నిన్ను గూర్చి --- పూరించుము? (62అ)
13. యెహోవా ఆత్మ వారికి ఏమి కలుగజేసెను? (63అ)
14. ఏది బీడాయెను? (64అ)
15. ఎద్దు వలె గడ్డి తినునది ఏది? (65అ)
16. "వాటి పురుగు చావదు వాటి అగ్ని ఆరదు" రిఫెరన్స్ ఏమిటి? (66అ)
17. ఏ దిక్కు నుండి కీడు బయలుదేరి దేశనివాసుల మీదకి వచ్చును? (యిర్మీయా 1అ)
18. నీ చెడుతనము నిన్ను ---. పూరించుము?(2అ)
19. నీ ----ను నేను బాగుచేసెదను. పూరించుము? (3అ)
20. ఏమి చేయుటకు వారికి బుద్ధి చాలదు? (4అ)

**గమనిక :-** మీ జవాబులను **SMS/Whatsapp**ద్వారా కూడా పంపవచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **"బైబిల్ క్విజ్-42"** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫెరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదిలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్‌బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

**అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాసిన వారిలో ఒకరికి**
**"నా స్నేహితుడు"** **(అబ్రాహాము కథ)**
**అను పుస్తకము (వెల రూ. 70/-) లక్కిడిప్ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా పంపబడును**

## బైబిల్ క్విజ్ - 41 జవాబులు

**1.** యెరూషలేములో(యెషయా31:9) **2.** నీతి(32:17) **3.** భక్తిహీనులను (33:14) **4.** బొస్రాలో (34:6) **5.** సీయోనుకు (35:9) **6.** రబ్షాకే(36:14) **7.** అరారాతు(37:37) **8.** 38:19 **9.** గడ్డి (39:7) **10.** యౌవనస్థులు(40:30) **11.** దీనదరిద్రులు (41:17) **12.** యెరూషలేములో (2:3) **13.** వాత (3:24) **14.** మహిమ అంతటి (4:5) **15.** మేఘముల (5:30 ) **16.** 6:7 **17.** షెయార్యాషూబు (7:3) **18.** ప్రమాణవాక్యమును (8:20) **19.** భక్తిహీనత (9:18) **20.** క్షయరోగము (10:16)